News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :251 | ఖమ్మం | శుక్రవారం, సెప్టెంబర్ 25, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## ఎమ్మెల్యేగా దానం

# అనర్హుడే



- పిటిషన్ డిస్మిస్ చేసిన సుప్రీంకోర్టు
- హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ దానం నాగేందర్ వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు డిస్మిస్ చేసింది.
- ఆయనపై అనర్హత వేటు వేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది
- సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నట్లు దానం నాగేందర్ తెలిపారు.
- నాకు ప్రజా క్షేత్రంలో బలం ఉంది కలిసి పని చేస్తాం తప్పకుండా గెలుస్తాం

హైదరాబాద్

దానం నాగేందర్‌కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ దానం వేసిన పిటిషన్?ను సుప్రీంకోర్టు డిస్మిస్ చేసింది. ఆయన ఎమ్మెల్యేగా అనర్హుడని ప్రకటించిన హైకోర్టు తీర్పును సర్వోన్నత న్యాయస్థానం సమర్థించింది. ఒక పార్టీ నుంచి గెలిచి మరో పార్టీ తరఫున పోటీ చేయడాన్ని తప్పుపట్టిన సుప్రీంకోర్టు, దానం నాగేందర్ పిటిషన్‌ను కొట్టివేసింది. హైకోర్టు తీర్పులో జోక్యం చేసుకునేందుకు ఏమీ లేదని, ఘర్ వాపసీ చట్ట సభలకు వర్తించదని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ సందర్భంగా ఆయారాం, గయారాంలు పెరుగుతున్నారని.. వివరాలు 2లో..



## ఎంత అధికారం వచ్చినప్పటికీ సేవా మార్గాన్ని వీడం

- సేవా సంకల్ప్ యాత్రలో పాల్గొన్న వారితో సంభాషించిన ప్రదాని మోదీ
- సేవనే తమ పాలన, విలువలకు కేంద్రబిందువన్న ప్రధాని
- ప్రజలకు సేవ చేయడమే తమ ప్రాథమిక లక్ష్యంగా ఉండాలి
- ప్రజలకు సేవ చేస్తే, ఆ సేవ సందేశంగా మారుతుంది

## స్పీకర్ చాటున దాక్కోవచ్చని భావించిన రాహుల్, రేవంత్‌లకు ఇది

# సుప్రీం చెంపపెట్టు

- దానం నాగేందర్ అనర్హతను సమర్థించిన సుప్రీంకోర్టు
- ఇది రాహుల్, రేవంత్‌కు తగిలిన చెంపపెట్టు అన్న కేటీఆర్
- ఫిరాయింపుల ద్వారా ప్రజా తీర్పును దొంగిలించాలని చూశారని విమర్శ
- రాజ్యాంగాన్ని కాపాడాలనే కాంగ్రెస్ ద్వంద్వ వైఖరి బయటపడిందన్న హరీశ్ రావు
- పార్టీ మారిన మిగతా ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించాలని రాహుల్‌కు సవాల్



హైదరాబాద్

బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచి కాంగ్రెస్‌లో చేరిన దానం నాగేందర్‌కు సుప్రీంకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. పార్టీ ఫిరాయింపుల చట్టం కింద తనపై అనర్హత వేటు వేయడాన్ని సవాల్ చేస్తూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం గురువారం కొట్టివేసింది. ఈ విషయంలో జోక్యం చేసుకునేందుకు ఎలాంటి ఆధారాలు లేవని స్పష్టం చేస్తూ, తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది. ఈ తీర్పుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఇది లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తగిలిన "సుప్రీం చెంపపెట్టు" అని అభివర్ణించారు. ఎక్స్ వేదికగా స్పందిస్తూ, అనర్హత వేటు నుంచి తప్పించుకోవడానికి దానం నాగేందర్ చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయని పేర్కొన్నారు. "ఫిరాయింపుల ద్వారా ప్రజా తీర్పును వివరాలు 2లో..

## హైదరాబాద్ నుంచి

# నందిగామ వరకే

- 6 వరుసలుగా హైదరాబాద్-విజయవాడ-మచిలీపట్నం హైవే
- విస్తరణలో కీలక ముందడుగు
- హైదరాబాద్-విజయవాడ-మచిలీపట్నం హైవే విస్తరణకు ఎన్‌హెచ్ఏఐ టెండర్ నోటిఫికేషన్‌ను జారీ
- హైదరాబాద్- విజయవాడ-మచిలీపట్నం జాతీయ రహదారి (ఎన్‌హెచ్-65) 4 నుంచి 6 వరుసలుగా విస్తరించనున్నారు



హైదరాబాద్/విజయవాడ

హైదరాబాద్- విజయవాడ-మచిలీపట్నం నేషనల్ హైవే (ఎన్‌హెచ్-65) 4 నుంచి ఆరు వరుసలుగా విస్తరించేందుకు కీలక ముందడుగు పడింది. ఇందులో భాగంగానే హైదరాబాద్ నుంచి నందిగామ వరకు, విజయవాడ నుంచి మచిలీపట్నం వరకు రెండు ప్యాకేజీలుగా బిడ్‌లను ఆహ్వానిస్తూ ఎన్‌హెచ్ఏఐ బుధవారం టెండర్ నోటిఫికేషన్?ను జారీ చేసింది. అయితే ఈ పనులకు సెంట్రల్ ఎకనమిక్ ఎఫైర్స్ కేబినెట్ కమిటీ ఆమోదం లభించాల్సి ఉంది. వివరాలు 2లో..

## సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై అభిశంసనకు సిద్ధమైన విపక్షాలు



- పార్లమెంటులో తీర్మానం పెట్టేందుకు సన్నాహాలు!
- పార్లమెంటులో తీర్మానం తెచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం
- ఎన్నికల కమిషన్‌లో భిన్నాభిప్రాయాల అంశం తెరపైకి రాగా విపక్షాల నిర్ణయం!

## కాక్రోచ్ పార్టీ 48 గంటల అల్టిమేటం

- సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై పెరుగుతున్న ఒత్తిడి
- ఈసీలో విభేదాల వ్యవహారంతో రాజకీయ దుమారం
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామాకు సీజేపీ 48 గంటల గడువు
- రాజీనామా చేయకపోతే దేశవ్యాప్త ఆందోళన చేపడతామని హెచ్చరిక
- రానున్న అసెంబ్లీ ఎన్నికలను నిలిపివేయాలని డిమాండ్
- ఇప్పటికే విపక్షాల విమర్శల నేపథ్యంలో పెరిగిన ప్రాధాన్యం





## మోదీ, అమిత్ షా, సీఈసీ

# దేశ ద్రోహులు

- జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాల్సిందే
- సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ అంశంపై ప్రెస్‌మీట్ నిర్వహించిన రాహుల్‌గాంధీ
- సీఈసీ చేసిన పని భారత దేశానికి వ్యతిరేకమైన చర్యగా అభివర్ణించిన కాంగ్రెస్ అగ్రనేత
- రాజ్యాంగంపై దాడులు చేస్తున్నప్పటికీ ఆయన్ను వారు కాపాడుతున్నారు

## మహేశ్ గౌడ్, అద్దంకి దయాకర్‌లపై

## పరువునష్టం పిటిషన్లను

# కోర్టు స్వీకరించింది

- తాను క్షుద్ర పూజలు చేశానంటూ తప్పుడు ప్రచారం చేశారంటూ హరీశ్ మండిపాటు
- ప్రజా సమస్యల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే ఇలాంటి నిందలు వేస్తున్నారని విమర్శ
- ఇప్పటి వరకు డిప్యూటీ స్పీకర్ నియామకం చేపట్టకపోవడం దారుణమని వ్యాఖ్య



హైదరాబాద్

తాను క్షుద్ర పూజలు చేశానంటూ తప్పుడు ప్రచారం చేసిన పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్‌లపై ఆధారాలతో క్రిమినల్ పరువు నష్టం పిటిషన్ దాఖలు చేయగా, కోర్టు విచారణకు స్వీకరించిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు తెలిపారు తెలిపారు. ఈ విషయంలో సెప్టెంబర్ 30న తన స్టేట్‌మెంట్ రికార్డు చేసేందుకు కోర్టు అనుమతించిందని వెల్లడించారు. నాంపల్లి కోర్టు వద్ద మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు, ప్రజా సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికే తమపై ఈ తరహా నీచమైన నిందలు వేస్తున్నారని హరీశ్ ఆరోపించారు. అధికారంలోకి వచ్చి ఇన్నాళ్లైనా అసెంబ్లీ .. వివరాలు 2లో..



## బీజేపీలో భారీ సంస్థాగత మార్పులు

- తెలుగు రాష్ట్రాల బీజేపీ ప్రధాన కార్యదర్శిగా మధుకర్..
- తెలంగాణ సంయుక్త ప్రధాన కార్యదర్శిగా దశరథ్
- ఏపీ, తెలంగాణ సంస్థాగత ప్రధాన కార్యదర్శిగా మధుకర్ నియామకం
- తెలంగాణ సంయుక్త ప్రధాన కార్యదర్శిగా దశరథ్ బాధ్యతలు

ఆంధ్రప్రదేశ్‌తో సహా 5 రాష్ట్రాలకు జాతీయ సంయుక్త ప్రధాన కార్యదర్శిగా శివప్రకాశ్

- దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలకు కొత్త సంస్థాగత ప్రధాన కార్యదర్శుల నియామకంః

## 22ఏ భూములపై రిజిస్ట్రేషన్లకు

# గ్రీన్ సిగ్నల్

- 22ఏ జాబితాలోని ఆస్తుల రిజిస్ట్రేషన్లకు మార్గం సుగమం
- జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, డీటీసీపీ అనుమతి ఉన్న ప్లాట్లు, భవనాలకు వర్తింపు
- తక్షణమే అమల్లోకి వచ్చిన ప్రభుత్వ తాజా ఆదేశాలు
- వేలాది మంది ఆస్తి యజమానులకు దక్కనున్న భారీ ఊరట
- అక్రమాలపై విచారణకు శ్రీదేవసేన నేతృత్వంలో ప్రత్యేక కమిటీ

హైదరాబాద్

రిజిస్ట్రేషన్ చట్టంలోని సెక్షన్ 22ఏ కింద నిషేధిత జాబితాలో చేరిన భూముల విషయంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వేలాది మంది ఆస్తి యజమానులకు భారీ ఊరట కల్పించింది. 22ఏ జాబితాలో ఉన్నప్పటికీ... జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, డీటీసీపీ వంటి సంస్థల నుంచి అనుమతులు పొందిన లేఅవుట్లు, భవనాలకు రిజిస్ట్రేషన్లు చేసేందుకు అనుమతి ఇచ్చింది. ఈ మేరకు వివరాలు 2లో..

# హైదరాబాద్ నుంచి నందిగామ వరకే

-మొదటిపేజీ తరువాయి

త్వరలోనే కమిటీ ముందుకు ఈ ప్రాజెక్టు ఫైల్ వెళ్లనుందని ఎన్‌హెచ్ఏఐ వర్గాలు వెల్లడించాయి. అనుమతులు వచ్చేంత లోపు, టెండర్ల ప్రక్రియను ఆరంభించినట్లు తెలిపాయి.

**హైదరాబాద్ నుంచి నందిగామ వరకే**

హైదరాబాద్ శివారు ప్రాంతమైన మల్కాపూర్ నుంచి నందిగామ వరకు 181.300 కిలోమీటర్లు ఆరు వరుసలుగా విస్తరణ, ఇరువైపులా సర్వీస్ రోడ్ల నిర్మాణాన్ని ఒక ప్యాకేజీగా చేపట్టారు. వీటి సివిల్ పనుల కోసం రూ.6,792.52 కోట్ల అంచనాతో టెండర్లు ఆహ్వానించారు. నిర్మించు(బిల్ట్), నిర్వహించు(ఆపరేట్), బదలాయించు(ట్రాన్స్?ఫర్)(బీవోటీ) విధానంలో ఈ పనులను చేపట్టనున్నారు. నవంబరు 23వ తేదీ వరకు బిడ్లు దాఖలు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. నవంబరు 25న బిడ్లను తెరవనున్నారు. ఈ ప్యాకేజీలో మల్కాపూర్ నుంచి చౌటుప్పల్, చిట్యాల, నార్కట్‌పల్లి, సూర్యాపేట, నకిరేకల్, నవాబుపేట, కోదాడ, నందిగామ వరకు రహదారి విస్తరణ పనులు జరుగనున్నాయి. ఇందులో 60 వాహనాల అండర్‌పాస్‌లు (వీయూపీలు), జంతువులు రోడ్డు దాటడానికి వీలుగా మరో 10 అండర్‌పాస్‌ల నిర్మించనున్నారు.

నందిగామ ప్రాంతం నుంచి విజయవాడ గొల్లపూడి వద్ద విజయవాడ బైపాస్ వరకు రహదారి విస్తరణకు సంబంధించి ప్రస్తుతం టెండర్లను ఆహ్వానించలేదు. ఈ ప్యాకేజీలో హైవే నిర్వహణ బాధ్యతలను చూస్తున్న గుత్తేదారు సంస్థకు 2031 వరకు గడువు ఉంది. ఆ సంస్థతో ఎన్?హెచ్?ఏఐ చర్చలు జరిపిన అనంతరం, దీనిపై నిర్ణయం తీసుకొని ముున్ముందు టెండర్లను ఆహ్వానించనున్నట్లుగా సమాచారం.

హ్యామ్ కింద విజయవాడ–మచిలీపట్నం మధ్య విస్తరణ



మరో ప్యాకేజీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడ నగర పరిధిలో కానూరు వద్ద సిద్ధార్థ కళాశాల నుంచి మచిలీపట్నం వరకు హైవేను విస్తరించనున్నారని సమాచారం. కానూరు సిద్ధార్థ కళాశాల నుంచి కంకిపాడు దాటిన తర్వాత దావులూరు టోల్‌ప్లాజా సమీపంలో అమరావతి ఓఆర్ఆర్ మలుపుతిరిగే చోటువరకు 14 కిలోమీటర్ల మేర ప్రస్తుతమున్న నాలుగు వరుసల హైవేకి ఇరువైపులా సర్వీస్ రోడ్లను నిర్మించనున్నారు. ఔటర్ రింగు రోడ్డు(ఓఆర్?ఆర్) క్రాస్ అయ్యే ప్రాంతం నుంచి మచిలీపట్నం వరకు 45.695 కిలోమీటర్ల మేర ఆరు వరుసలగా విస్తరిస్తారు. దీనిని హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హ్యామ్) కింద నిర్మిస్తున్నారు.

**భూసేకరణకు నోటిఫికేషన్**

హైదరాబాద్–నందిగామ మధ్య విస్తరణకు అవసరమైన భూసేకరణకు ఎన్‌హెచ్ఏఐ నోటిఫికేషన్?ను జారీచేసింది. చిట్యాల, నార్కట్‌పల్లి, కట్టంగూర్, నకిరేకల్, కేతేపల్లి మండలాల పరిధిలో కేవలం 6.32 హెక్టార్ల భూ సేకరణ చేయాల్సి ఉంది.

# దసరా నాటికి పదవులు పంపకం


**నల్గొండ :** రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్న తరుణంలో, అధికార కాంగ్రెస్ పార్టీ అందుకు తగ్గట్టు ప్రణాళికలు రచిస్తోంది. పార్టీ కోసం కష్టపడి పని చేసిన నాయకులు, కార్యకర్తలకు త్వరలోనే పదవుల పంపిణీకి ఏర్పాట్లు చేస్తోంది. దసరా పండుగను పురస్కరించుకుని రాష్ట్రంలోని వివిధ కార్పొరేషన్లు, నామినేటెడ్ పదవులను భర్తీ చేయడానికి పార్టీ అధిష్టానం, రాష్ట్ర నాయకత్వం ముమ్మర కసరత్తు చేస్తున్నాయి. రాబోయే ఎన్నికల వ్యూహంలో భాగంగా ఈ నియామకాలు అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్నాయి. వచ్చే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ పార్టీ ఇప్పటి నుంచే పావులు కదుపుతోంది. క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా నామినేటెడ్ పోస్టుల భర్తీ ప్రక్రియ సాగుతోంది. ఇందులో భాగంగానే వివిధ ప్రభుత్వ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, సహకార సంఘాలు, ఖంఅూ, మార్కెట్ కమిటీలకు చైర్మన్లు, వైస్ చైర్మన్ల నియామక ప్రక్రియను వేగవంతం చేశారుఇటీవల ఢిల్లీ పర్యటనలో ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తదితరులు పార్టీ అధిష్టానంతో సుదీర్ఘంగా చర్చలు జరిపారు. ఈ భేటీలో ఆశావహుల జాబితాను హైకమాండ్‌కు సమర్పించినట్లు తెలుస్తోంది. సీఎం రేవంత్ రెడ్డితో సంప్రదింపులు జరిపిన తర్వాత ఈ నియామకాలపై తుది నిర్ణయం వెలువడనుంది. విజయదశమి నాటికి ఈ ప్రక్రియను పూర్తి చేసి, కార్యకర్తలకు దసరా కానుకగా అందించాలని పార్టీ భావిస్తున్నట్లు సమాచారం.గత ఎన్నికల నుంచి పార్టీకి అంకితభావంతో



పనిచేసిన సీనియర్ నాయకులు, గ్రాస్‌రూట్ కార్యకర్తలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించారు. అదే సమయంలో పార్టీలోకి కొత్తగా చేరిన నాయకులకు సుమారు 20 శాతం మేర ప్రాతినిధ్యం కల్పించే అవకాశం ఉంది. అలాగే సామాజిక సమతుల్యతను కాపాడడంలో భాగంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, మహిళలకు సముచిత స్థానం కల్పించనున్నారు. పార్టీ సంస్థాగత బలోపేతంలో భాగంగా ఖాళీగా ఉన్న పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్స్ వంటి ఇతర కీలక పదవులను కూడా భర్తీ చేసే ఆలోచనలో నాయకత్వం ఉన్నట్లు తెలుస్తోంది. మొత్తానికి.. దసరా పండుగ వేళ కాంగ్రెస్ పార్టీ ప్రకటించబోయే ఈ నామినేటెడ్ పదవుల జాబితా పార్టీలో నెలకొన్న అసంతృప్తులను తొలగించి, శ్రేణుల్లో జోష్ నింపుతుందనే అంచనాలు వెలువడుతున్నాయి. రాబోయే రాజకీయ పోరుకు ఈ నియామకాలు ఒక బలమైన పునాదిగా మారుతాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు

# ఫాం హౌస్‌లో 10 ఎకరాల అసైన్డ్ భూమి?

**మెదక్ :** మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎర్రవల్లి ఫాంహౌస్ అంశం మరోసారి కేంద్ర బిందువుగా మారింది. ఈ భూములపై ప్రభుత్వం శరవేగంగా విచారణ చేపడుతోంది. సిద్ధిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లిలోని సర్వే నంబర్ 325లో ఉన్న ప్రభుత్వ గైరాన్ భూములు, అసైన్డ్ భూముల అన్యాక్రాంతంపై రెవెన్యూ యంత్రాంగం ఉక్కుపాదం మోపుతోంది.ప్రభుత్వ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు ఎర్రవల్లి, సమీప శివారు వెంకాపురం గ్రామాల్లో గత మూడు రోజులుగా భూ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. డిఫరెన్షియల్ గ్లోబల్ పొజిషనింగ్ సర్వే ద్వారా ప్రభుత్వ భూముల హద్దులను స్పష్టంగా గుర్తించారు. ప్రాథమిక విచారణలో కేసీఆర్ ఫాంహౌస్ పరిధిలో సుమారు 10 ఎకరాల అసైన్డ్ భూమి ఉన్నట్లు వెల్లడైంది. అంతేకాకుండా, దళితులకు కేటాయించాల్సిన ఈ భూములను కొందరు అన్యక్రాంతం చేసుకుని, ఫాంహౌస్ అవసరాల కోసం నీటి వనరుల నిర్మాణానికి ఉపయోగించినట్లు తేలింది.భూ ఆక్రమణలపై సిద్ధిపేట జిల్లా కలెక్టర్ కె.హైమావతి ఆదేశాల మేరకు అధికారులు చర్యలు వేగవంతం చేశారు. సర్వే నంబర్ 325 పరిధిలోని సుమారు 388.05 ఎకరాల గైరాన్ భూమి ఆక్రమణలను గుర్తించి, సంబంధిత భూయజమానులకు గత వారంలోనే 180 నోటీసులు జారీ చేశారు. ఈ నోటీసులపై స్పందించాల్సిన భూయజమానులు ఇవాల్టి నుంచి తమ పత్రాలతో అధికారుల ముందు హాజరవుతున్నారు. పట్టాదారు పాస్‌పుస్తకాలు, ఇతర చట్టబద్ధమైన పత్రాలను సమర్పిస్తే పరిశీలిస్తామని అధికారులు స్పష్టం చేశారు.గత ప్రభుత్వ హయాంలో ధరణి పోర్టల్ రాకతో రికార్డులు తారుమారయ్యాయని స్థానిక రైతులు ఆరోపిస్తున్నారు.



ఎర్రవల్లి, శివారు వెంకాపురం గ్రామాల మధ్య సర్వే నంబర్లు, భూ రికార్డుల్లో తీవ్రమైన లొసుగులు, ఓవర్‌లాపింగ్ ఉన్నాయని మర్కూక్ తహశీల్దార్ సరితకు స్థానికులు ఫిర్యాదు చేశారు. పాండురంగ రిజర్వాయర్ కోసం భూములు కోల్పోయిన రైతన్నలకు ప్రత్యామ్నాయ భూములు ఇస్తామని గతంలో ఇచ్చిన హామీలు నెరవేరలేదని వాపోతున్నారు.ఈ వివాదంపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం అత్యంత వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. వివాదాస్పద సర్వే నంబర్ 325లో నిబంధనలకు విరుద్ధంగా అసైన్డ్ భూములను అనుభవిస్తున్న అనర్హులను తొలగించడమే లక్ష్యంగా ప్రణాళిక రూపొందించారు. నిజమైన దళిత రైతులకు దక్కాల్సిన భూములను వెనక్కి తీసుకుని, నిరుపేద దళిత కుటుంబాలకు పంపిణీ చేయాలని సర్కార్ భావిస్తోంది. మరోవైపు ఏ ఒక్క దళితుడి లేదా గిరిజనుడి భూమిని ప్రభుత్వం తీసుకోదని, సెక్షన్ 22ఏ పై మళ్లీ సర్వే నిర్వహించి బాధితులకు న్యాయం చేస్తామని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

## మహేశ్ గౌడ్, అద్దంకి దయాకర్‌లపై పరువునష్టం పిటిషన్లను కోర్టు స్వీకరించింది

-మొదటిపేజీ తరువాయి

డిప్యూటీ స్పీకర్ నియామకం చేపట్టకపోవడం దారుణమని అన్నారు. సభా హక్కుల ఉల్లంఘన నోటీసులను కూడా స్పీకర్ పట్టించుకోవడం లేదని మండిపడ్డారు.

ఎమ్మెల్యే దానం నాగేందర్ అనర్హత వ్యవహారంలో సుప్రీంకోర్టు వెలువరించిన ఆదేశాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చెంపపెట్టు లాంటివని అభివర్ణించారు. లోక్‌సభలో రాజ్యాంగ సంరక్షకుడిగా మాట్లాడే రాహుల్ గాంధీ, తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేలతో తక్షణమే రాజీనామాలు చేయించాలని డిమాండ్ చేశారు. ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలను కాపాడేందుకు స్పీకర్ ప్రయత్నించారని, అయితే పార్టీ మారిన ఎమ్మెల్యేలందరికీ సుప్రీంకోర్టు తీర్పుతో అనర్హత వేటు తప్పదని స్పష్టం చేశారు. ఇప్పటికైనా ఫిరాయింపు నేతలు రాజీనామాలు చేసి ప్రజా తీర్పును కోరాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్యేగా దానం అనర్హుడే

-మొదటిపేజీ తరువాయి

వ్యాఖ్యానించింది. అటు సుప్రీంకోర్టు తీర్పుపై దానం నాగేందర్ స్పందించారు. సర్వోన్నత న్యాయస్థానం తీర్పును స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ఒక పార్టీ నుంచి శాసనసభ్యుడిగా ఎన్నికైన వ్యక్తి మరో పార్టీ నుంచి లోక్‌సభకు పోటీ చేయకూడదని రాజ్యాంగపరమైన నిషేధమేమీ లేదని సుప్రీంలో దాఖలు చేసిన పిటిషన్‌లో దానం నాగేందర్ పేర్కొన్నారు. దానిని ప్రాతిపదికగా తీసుకొని తెలంగాణ హైకోర్టు తనను ఎమ్మెల్యేగా అనర్హుడిగా ప్రకటించడాన్ని ఆయన తప్పుబట్టారు. గతంలో ఈ విధంగా వేరే పార్టీ నుంచి పోటీ చేశారన్న కారణంతో బిహార్ రాష్ట్రానికి చెందిన మహాచంద్రప్రసాద్ అనే వ్యక్తిని సుప్రీంకోర్టు అనర్హుడిగా ప్రకటించిందన్న ఏకైక కారణాన్ని ప్రాతిపదికగా తీసుకొని శాసన సభాపతి ఆదేశాలను హైకోర్టు కొట్టేయడం పొరపాటు అని పేర్కొన్నారు. ఈ పిటిషన్?పై విచారించిన సుప్రీంకోర్టు, హైకోర్టు తీర్పును సమర్థించింది.

**సుప్రీంకోర్టు తీర్పుపై దానం నాగేందర్ స్పందన**

సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నానని దానం నాగేందర్ అన్నారు. సర్వోన్నత న్యాయస్థానం గురువారం తీర్పును వెలువరించిన సందర్భంగా ఆయన స్పందించారు. తనకు ప్రజా క్షేత్రంలో బలం ఉందని తెలిపారు. తాను ప్రతి ఇంటికి సేవ చేశానని వాళ్లను అడిగితే తెలుస్తుందన్నారు. ఉపఎన్నికల్లో పోటీపై సీఎం స్పష్టత ఇస్తారన్నారు. "సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నా. గతంలో మూడు సార్లు గెలిచాను. ఒక ఉపఎన్నికలో 1,600 ఓట్లతో ఓడిపోయాను. ఇప్పుడు పరిస్థితులు చాలా అనుకూలంగా ఉన్నాయి. నాకు ప్రజా క్షేత్రంలో బలం ఉంది కలిసి పని చేస్తాం తప్పకుండా గెలుస్తాం. పోటీపై సీఎం స్పష్టత ఇస్తారు"

**ఇదీ కేసు నేపథ్యం**

పార్టీ ఫిరాయింపుల అంశంలో దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ శాసనసభ్యుడు పాడి కౌశిక్ రెడ్డి, బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డిలు స్పీకర్‌కు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. విచారణ చేపట్టిన సభాపతి ఈ పిటిషన్‌లను కొట్టివేశారు. స్పీకర్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ వీరిద్దరూ హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ చేపట్టిన రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం దానం నాగేందర్?పై అనర్హత వేటు వేస్తూ ఇటీవల తీర్పును వెలువరించింది.

బీఆర్ఎస్ సభ్యుడిగా ఉంటూ కాంగ్రెస్ అభ్యర్థిగా 2024 లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ నియోజకవర్గం నుంచి పోటీ చేసినందున రాజ్యాంగంలోని పదో షెడ్యూల్ ప్రకారం దానం నాగేందర్‌ను అనర్హుడిగా ప్రకటిస్తున్నట్లు పేర్కొంది. దానంపై అనర్హత నేపథ్యంలో ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీగా ఉన్నట్లు పరిగణనలోకి తీసుకోవాలని పేర్కొంది. ఈ ఉత్తర్వుల ప్రతిని స్పీకర్ కార్యదర్శికి, ఎన్నికల సంఘానికి పంపాలని రిజిస్ట్రీని ఆదేశించింది.

**అలా చేయడం స్వచ్ఛందంగా సభ్యత్వాన్ని వదులుకున్నట్లే**

బీఆర్ఎస్ సభ్యుడిగా ఉంటూ కాంగ్రెస్ తరఫున పోటీ చేసినందున స్వచ్ఛందంగా బీఆర్ఎస్ సభ్యత్వాన్ని వదులుకున్నట్లేనని, కాంగ్రెస్ తరఫున పోటీ చేయడం అన్నది పదో షెడ్యూల్ ప్రకారం బీఆర్ఎస్ సభ్యత్వాన్ని స్వచ్ఛందంగా వదులుకోవడం అవుతుందా లేదా అన్నదానిపై స్పీకర్ సమాధానమిచ్చారని హైకోర్టు తెలిపింది. శాసనసభ్యుడిగా ఉంటూ లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయడాన్ని రాజ్యాంగపరంగా నిషేధించలేదని, ఒకవేళ మరో పార్టీ టిక్కెట్?పై లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయడాన్ని పార్టీ ఫిరాయింపుగా పరిగణించాల్సి వస్తే రాజ్యాంగం దాన్ని స్పష్టంగా పేర్కొని ఉండేదని, అలా నిర్దేశించనపుడు రాజ్యాంగ అనర్హతను నిర్ధారించలేమని స్పీకర్ పేర్కొన్నట్లు హైకోర్టు వివరించింది.

## 22ఏ భూములపై రిజిస్ట్రేషన్లకు తెలంగాణ సర్కార్ గ్రీన్ సిగ్నల్

-మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేయగా, అవి తక్షణమే అమల్లోకి వస్తాయని స్పష్టం చేసింది. సాంకేతిక కారణాలు లేదా రెవెన్యూ వర్గీకరణల వల్ల 22ఏ జాబితాలో చేరినప్పటికీ, చట్టబద్ధమైన ప్రణాళికా సంస్థల నుంచి అనుమతులు ఉంటే రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయవచ్చని ప్రభుత్వం తెలిపింది. ఈ నిర్ణయంతో ఇప్పటివరకు రిజిస్ట్రేషన్లు నిలిచిపోయిన ఆస్తుల యజమానులు ఇకపై నేరుగా తమ ఆస్తులను రిజిస్ట్రేషన్ చేసుకోవడమే కాకుండా, ఇతరులకు బదిలీ చేసేందుకు కూడా మార్గం సుగమమైంది. ముఖ్యంగా హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్–మల్కాజ్‌గిరి, సంగారెడ్డి జిల్లాల్లోని అనేక హౌసింగ్ కాలనీల నివాసితులకు ఈ నిర్ణయం పెద్ద ఉపశమనం కలిగించనుంది. చాలాకాలంగా స్తంభించిపోయిన స్థిరాస్తి లావాదేవీలు తిరిగి ఊపందుకుంటాయని భావిస్తున్నారు. ఈ ప్రయోజనం పొందాలనుకునే యజమానులు సంబంధిత పత్రాలతో అధికారులకు దరఖాస్తు చేసుకుని, తమ ఆస్తులపై ఉన్న రిజిస్ట్రేషన్ ఆంక్షలను తొలగించుకోవచ్చని రెవెన్యూ శాఖ సూచించింది. మరోవైపు, 22ఏ భూముల అంశంపై అసెంబ్లీలో జరిగిన చర్చ అనంతరం ప్రభుత్వం ఒక ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన ఛైర్‌పర్సన్‌గా వ్యవహరించే ఈ కమిటీలో రాజీవ్‌గాంధీ హనుమంతు, సందీప్‌కుమార్ ఝా సభ్యులుగా ఉంటారు. ఆయా జిల్లాల కలెక్టర్లు కూడా ఈ కమిటీలో భాగస్వాములుగా ఉంటారు. 22ఏ భూముల విషయంలో జరిగిన అక్రమాలు, నిబంధనల ఉల్లంఘనలపై ఈ కమిటీ విచారణ చేపట్టనుంది. ఈ కమిటీ పరిధి కేవలం 22ఏ అంశానికే పరిమితం కాదని ప్రభుత్వం స్పష్టం చేసింది.

## స్పీకర్ చాటున దాక్కోవచ్చని భావించిన రాహుల్, రేవంత్‌లకు ఇది "సుప్రీం చెంపపెట్టు"

-మొదటిపేజీ తరువాయి

దొంగిలించి, స్పీకర్ చాటున దాక్కోవచ్చని రాహుల్, రేవంత్ భావించారు. స్పీకర్ కార్యాలయాన్ని అడ్డుపెట్టుకుని ఫిరాయింపులను ప్రోత్సహించే వారి ప్రయత్నాలను ఈ తీర్పు బట్టబయలు చేసింది" అని కేటీఆర్ ఆరోపించారు. త్వరలో ఖైరతాబాద్‌లో జరగనున్న ఉప ఎన్నికల్లో ప్రజలు మూడేళ్ల ద్రోహానికి, హామీల ఉల్లంఘనకు తగిన తీర్పు ఇస్తారని ఆయన వ్యాఖ్యానించారు. "ఒక వికెట్ పడింది.. త్వరలో మరిన్ని పడతాయి" అని హెచ్చరిస్తూ, తన పోస్ట్ చివరలో "మార్క్ మై వర్డ్స్, ఎమ్మెల్యే చోర్ ఏరాహుల్‌గాంధీ" అని ఘాటుగా విమర్శించారు.

కాంగ్రెస్ ద్వంద్వ వైఖరిపై హరీశ్ రావు ఫైర్

సుప్రీంకోర్టు తీర్పును బీఆర్ఎస్ శాసనసభ ఉప నాయకుడు హరీశ్ రావు కూడా స్వాగతించారు. "రాజ్యాంగాన్ని కాపాడతాం" అని చెప్పే కాంగ్రెస్ ద్వంద్వ వైఖరికి ఇది చెంపపెట్టు అని అన్నారు. "పదేపదే 'సంవిధాన్ బచావో' అని నినదించే రాహుల్ గాంధీకి ఇప్పుడు అసలైన పరీక్ష ఎదురైంది. ఆయనకు నిజంగా రాజ్యాంగంపై నమ్మకం ఉంటే, కాంగ్రెస్‌లో చేరిన మిగతా ఎమ్మెల్యేలందరితో వెంటనే రాజీనామా చేయించి, తిరిగి ప్రజా తీర్పు కోరాలి" అని డిమాండ్ చేశారు. ఢిల్లీలో రాజ్యాంగ నైతికత గురించి మాట్లాడి, తెలంగాణలో తమ పార్టీ చర్యలపై మౌనంగా ఉండటం సరికాదని హరీశ్ రావు విమర్శించారు. "సంవిధాన్ బచావో అనేది రాజ్యాంగ నిబద్ధతా లేక కేవలం రాజకీయ నినాదమా?" అని ఆయన ప్రశ్నించారు.

## మధురాపురంలో గణపతి లడ్డూలకు ఘనంగా వేలం

రూ.1,81,234లకు మూడు లడ్డూలను దక్కించుకున్న వెంకట్ రెడ్డి కుటుంబం



సి కే న్యూస్ షాద్ నగర్ :సెప్టెంబర్ 24:రంగారెడ్డి జిల్లా మధురాపురం హనుమాన్ దేవాలయంలో తొమ్మిది రాత్రుల పాటు ప్రత్యేక పూజలందుకున్న ముగ్గురు మహాగణపతుల లడ్డూలకు వేలం పాట నిర్వహించారు. ఈ వేలంపాటలో మల్కయ్యగారి వెంకట్ రెడ్డి ఆర్ఐ కుటుంబ సభ్యులు ఉత్సాహంగా పాల్గొని మూడు లడ్డూలను దక్కించుకున్నారు.వేలంపాటలో మొదటి లడ్డూను రూ.60,999లకు మల్కయ్యగారి వెంకట్ రెడ్డి ఆర్ఐ, రెండవ లడ్డూను రూ.65,116లకు ఆయన కుమార్తె మల్కయ్యగారి చైత్రా రెడ్డి, మూడవ లడ్డూను రూ.55,119లకు ఆయన కుమారుడు మల్కయ్యగారి అనిరుధ్ రాంరెడ్డి దక్కించుకున్నారు.మూడు లడ్డూలకు కలిపి మొత్తం రూ.1,81,234 వేలం ద్వారా సమకూరింది. వేలంపాట సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణపతి నామస్మరణతో సందడి చేశారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి కుటుంబ సభ్యులను ఆలయ నిర్వాహకులు, భక్తులు అభినందించారు.

## ఎడ్ల బండిపై బొజ్జ గణపయ్య శోభయాత్ర - సంప్రదాయానికి నమస్సులు,

పాత జ్ఞాపకలతో ప్రజల సందడి







సెప్టెంబర్ 24 (సీ కే న్యూస్) చేగుంట:చేగుంట మండల కేంద్రంలోని హనుమాన్ కాలనీ నివాసులు జైశ్రీరామ్ యూత్ ఆధ్వర్యంలో శ్రీ విఘ్నేశ్వర గణపయ్య శోభాయాత్రను కన్నుల విందుగా సాగింది, వినాయక నిమజ్జనం అంటేనే డీజేలు, హంగామా కాదు. మన సంప్రదాయాన్ని గుర్తు చేస్తూ చేగుంట పట్టణ కేంద్రంలో విఘ్నేశ్వరుని శోభయాత్ర ఎడ్ల బండిపై అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగింది.రంగురంగుల పూలతో అలంకరించిన ఎడ్ల బండిపై కొలువైన గణనాథుడు, మేళతాళాలతో, కోలాటాలతో, భక్తుల గణపతి నినాదాల మధ్య ఊరేగింపుగా సాగాడు. పాతకాలపు రోజులను గుర్తు చేసిన ఈ సంప్రదాయ శోభయాత్రను చూడడానికి గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.ఆధునికతలో మన సంస్కృతిని మరిచిపోకుండా, ఎడ్ల బండిపై గణపయ్యను ఊరేగించడం నిజంగా అభినందనీయం అని పెద్దలు అన్నారు. ఈ కార్యక్రమంలో గణపతి బప్పా మోరియా అంటూ గణపయ్య శ్రీరామ్ యూత్ సభ్యులు, అయిత దివాకర్, వడ్ల నవీన్, కుమ్మరి శంకర్, సోమ ప్రశాంత్, సోమ అనిల్,కర్రె శీను, మాదాస్ మనీ, మాదాస్ శశికాంత్, శ్రీరామ్ యూత్ సభ్యులు ప్రజలు పాల్గొన్నారు,

## బీరం హర్షవర్ధన్‌రెడ్డిని పరామర్శించిన కొప్పునూరు బీఆర్ఎస్ నాయకులు

బీరం లక్ష్మారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు



సీకే న్యూస్ కొల్లాపూర్ ప్రతినిధి : పితృవియోగంతో బాధలో ఉన్న కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డిని కొప్పునూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పరామర్శించారు. ఈ సందర్భంగా సింగోటం గ్రామంలో ఏర్పాటు చేసిన క్రీ.శే. బీరం లక్ష్మారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మాజీ ఎంపీటీసీ తగరం లక్ష్మి కురుమయ్య, డైరెక్టర్ దేగ శేఖర్, సీనియర్ నాయకులు మహేశ్వర్‌రెడ్డితో పాటు కొప్పునూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు. బీరం లక్ష్మారెడ్డి మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. "లక్ష్మారెడ్డి సేవలు చిరస్మరణీయం"బీరం లక్ష్మారెడ్డి మృతి కుటుంబానికే కాకుండా ఆయనతో అనుబంధం ఉన్న వారందరికీ తీరని లోటని నాయకులు పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షురాలు తగరం లక్ష్మి కురుమయ్య, మండల సీనియర్ నాయకులు వులు పాల మహేశ్వర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ కురుమయ్య, సొసైటీ మెంబర్ దేగ శేఖర్ యాదవ్, వార్డు మెంబర్లు బిజనములో జగదీష్, బడికల సత్తి, కొట్టే స్వాములు, డ్రైవర్ కురుమయ్య, గుడిసె కురుమయ్య, బోర్గా ఆంజనేయులు, ఉదయ్ కుమార్, బూర్గుల బాలు, మధు, పసుల రాజు, బూరుగుల సురేష్, బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# చేగుంటలో 'ఐఐఎఫ్ఎల్ గోల్డ్ లోన్' బ్రాంచ్ శాఖ ప్రారంభం,

సెప్టెంబర్ (సీ కే న్యూస్) చేగుంట :చేగుంట మండల కేంద్రంలో నూతన ఫైనాన్స్ లిమిటెడ్ ప్రారంభం, ప్రముఖ ఆర్థిక సేవల సంస్థ ఇండియా ఇన్ఫోలైన్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఐఐఎఫ్ ఎల్ ) నూతన గోల్డ్ లోన్ శాఖను గురువారం చేగుంట హైదరాబాద్ మెయిన్ రోడ్డులో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చేగుంట మహంకాళి ఆలయ కమిటీ చైర్మన్ సంద్రుగు సతీష్, గ్రామ ఉపసర్పంచ్ మహమ్మద్ రఫీ, పాల్గొని ఐఐఎఫ్ఎల్ అసోసియేట్ జోనల్ హెడ్ ప్రవీణ్ రెడ్డి, ఏరియా మేనేజర్ సందీప్ రెడ్డి, బ్రాంచ్ మేనేజర్ కె. శేఖర్ గౌడ్ తో కలిసి రిబ్బన్ కట్ చేసి నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత ప్రజలకు, వ్యాపారులకు, రైతులకు అత్యవసర ఆర్థిక అవసరాల కోసం గోల్డ్ లోన్ సేవలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. వినియోగదారులకు నాణ్యమైన, వేగవంతమైన పారదర్శక సేవలు అందిస్తూ చేగుంట పరిసర ప్రాంత ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు.

?ఈ కార్యక్రమంలో టెరిటరీ మేనేజర్ గజ్జెల అనిల్, మెదక్ బ్రాంచ్ మేనేజర్ టి. విజయ్ కుమార్, ఐఐఎఫ్ఎల్ సిబ్బంది ఎన్. రజని కుమారి, కె. దాస్, కె. వరుణ్ కుమార్, వార్డు సభ్యులు హరీఫ్, ఆకుల సుఖేందర్, ఉదయ్, పంచాయతీ సిబ్బంది తలారి లింగం,చేగుంట పట్టణ ప్రజలు వినియోగదారులు పాల్గొన్నారు.



# చెత్తబుట్టల పంపిణీ:

తడి, పొడి చెత్తను వేరుచేయాలి:
సర్పంచ్ ప్రవంతి సతీష్,



సెప్టెంబర్ 24 (సీకే న్యూస్) చేగుంట:మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదేశాల మేరకు, చేగుంట పట్టణ కేంద్రంలోనీ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో చెత్తబుట్టల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు, పరిసరాల పరిశుభ్రత, స్వచ్ఛ చేగుంట లక్ష్యంగా గురువారం నాడు ఇంటింటికీ చెత్తబుట్టల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా, సర్పంచ్ సంద్రుగు ప్రవంతి మాట్లాడుతూ.. ప్రతి ఇంటికి రెండు బుట్టలను అందజేస్తున్నామని, ప్రజలు తడి చెత్త, పొడి చెత్తను వేరువేరుగా ఆ బుట్టల్లోనే సేకరించి ఉంచాలని వారు సూచించారు. గ్రామపంచాయతీ పారిశుధ్య సిబ్బంది ట్రాక్టర్లతో వచ్చినప్పుడు మాత్రమే ఆ చెత్తను వారికి అందించాలి, ఎట్టి పరిస్థితుల్లోనూ బహిరంగ ప్రదేశాలలో మరియు రోడ్లపై చెత్తాచెదారాన్ని వేయరాదని స్పష్టం చేశారు. వర్షాకాలం నేపథ్యంలో గ్రామంలో వ్యాధుల బారిన పడకుండా ప్రబలు పరిశుభ్రతను కాపాడటంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకం అందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

?ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంద్రుగు ప్రవంతి సతీష్, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, మహంకాళి ఆలయ కమిటీ చైర్మన్ సంద్రుగు సతీష్, గ్రామ పాలకవర్గ సభ్యులు ఆకుల సుఖేందర్, హరీఫ్, నాగరాణి లింగం, ఉదయ్, పంచాయతీ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పోషణే ఆరోగ్యానికి పునాది

- పోషకాహారంతో ఆరోగ్యకర భవిష్యత్
- ఏన్కూరులో సామూహిక శ్రీమంతాలు, అక్షరాభ్యాసం
- పౌష్టికాహార స్టాళ్లను పరిశీలించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్

సీకే న్యూస్ ఖమ్మం ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు సెప్టెంబర్ 24 2026: పోషకాహారం ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేయడంతో పాటు గర్భిణులు, బాలింతలు, చిన్నారుల్లో పోషకాహారంపై అవగాహన కల్పించేందుకు 9వ పోషణ మాసం కార్యక్రమాలను ఏన్కూరు మండలంలో ఘనంగా నిర్వహించారు. సెప్టెంబర్ 8 నుంచి అక్టోబర్ 8 వరకు నిర్వహిస్తున్న పోషణ మాసం కార్యక్రమాల్లో భాగంగా గురువారం ఏన్కూరు రైతు వేదికలో కామేపల్లి ప్రాజెక్టు పరిధిలోని ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సామూహిక శ్రీమంతాలు, అక్షరాభ్యాసం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమానికి వైరా ఎమ్మెల్యే మాలోత్ రామదాసు నాయక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ప్రారంభంలో జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రామదాసు నాయక్, అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి నిర్వహించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. కార్యక్రమానికి హాజరైన గర్భిణీ మహిళలకు ఏన్కూరు మార్కెట్ కమిటీ చైర్మన్ గుగులోత్ లచ్చిరాం నాయక్ చీరలను అందజేశారు.

తదుపరి ఎమ్మెల్యే రామదాసు నాయక్‌తో పాటు అధికారులు, ప్రజాప్రతినిధులు గర్భిణీ మహిళలకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. అక్షింతలతో గర్భిణులను ఆశీర్వదించి, తల్లి మరియు శిశువు ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం చిన్నారులతో అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించి ఆశీర్వదించారు.

అంగన్వాడీ కేంద్రాలకు క్రమం తప్పకుండా హాజరవుతున్న చిన్నారులను ప్రోత్సహించే ఉద్దేశంతో వారికి స్టీల్ వాటర్ బాటిళ్లను పంపిణీ చేశారు. పిల్లలు అంగన్వాడీ కేంద్రాలకు క్రమం తప్పకుండా హాజరై పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు ఆరోగ్యకరమైన అలవాట్లను అలవర్చుకోవాలని సూచించారు.

పౌష్టికాహార స్టాళ్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పోషణ మాసం సందర్భంగా ఏన్కూరు మండలంలోని వివిధ అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో తక్కువ ఖర్చుతో అధిక పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను తయారు చేసి ప్రత్యేక స్టాళ్లను ఏర్పాటు చేశారు. సుమారు 500 రకాల పౌష్టికాహార పదార్థాలను ప్రదర్శనలో ఉంచారు. స్టాళ్లను ఎమ్మెల్యే రామదాసు నాయక్, అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా స్టాళ్లలో ఏర్పాటు చేసిన వివిధ రకాల పౌష్టికాహార పదార్థాలను ఎమ్మెల్యే రుచి చూసి వాటి తయారీ, పోషక విలువల గురించి అంగన్వాడీ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

అనంతరం గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు సమతుల్య ఆహారం, పోషక పదార్థాల ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. పౌష్టికాహారాన్ని ప్రతి కుటుంబంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పోషకాహార వినియోగం, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై ప్రతిజ్ఞ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోత్ రామదాసు నాయక్ మాట్లాడుతూ.. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని నిర్వాహకులకు సూచించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనలో అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధికి ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తోందన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల్లో ఉన్న సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం ప్రభుత్వ ఘనత అని పేర్కొన్నారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని అంగన్వాడీ సిబ్బందికి సూచించారు.

అనంతరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే రామదాసు నాయక్ చేతుల మీదుగా స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు.

కార్యక్రమంలో జిల్లా మహిళా సంక్షేమ అధికారి ఏ. ప్రమీల రాణి, కామేపల్లి సీడీపీఓ ఉమా, ఎంపీడీఓ భాగ్యశ్రీ, తహసీల్దార్ సీహెచ్ శేషగిరిరావు, సూపర్‌వైజర్లు భవాని, బక్కమ్మ, ఏన్కూరు మార్కెట్ కమిటీ చైర్మన్ గుగులోత్ లచ్చిరాం నాయక్, కాంగ్రెస్ నాయకులు మేడ ధర్మారావు, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి సామేలు, అంగన్వాడీ కార్యకర్తలు, సిబ్బంది, గర్భిణులు, చిన్నారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.




## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు పోలీసుల హెచ్చరిక

అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లొద్దు.. నీటి ప్రాంతాల వైపు వెళ్లి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు




సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని, సెప్టెంబర్ 24: చింతకాని మండలంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రాబోయే రెండు రోజులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చింతకాని ఎస్సై జి. నరేష్ సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో తప్ప ప్రజలు బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని కోరారు.చెరువులు, కాలువలు, ఇతర నీటి ప్రాంతాల వద్దకు వెళ్లవద్దని సూచించారు. ముఖ్యంగా పిల్లలను నీటి ప్రాంతాల వైపు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. వర్షాల కారణంగా రోడ్లపై చెట్లు పడటం,రహదారులకు అడ్డంకులు ఏర్పడటం లేదా నీటి ప్రవాహం కారణంగా రాకపోకలకు అంతరాయం ఏర్పడితే వెంటనే చింతకాని పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై నరేష్ కోరారు.చిన్న చిన్న ఆనందాల కోసం అజాగ్రత్తగా వ్యవహరించి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని, ప్రజల భద్రతే పోలీసుల ప్రథమ కర్తవ్యమని ఎస్సై పేర్కొన్నారు.

## చింతకాని ఎస్సైని అభినందించిన మహిళా భక్తులు



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని: పోలీసులు మండల వ్యాప్తంగా డీ జే లను నిషేధించి ప్రశాంత వాతావరణంలో గణేష్ శోభాయాత్రను నిర్వహిస్తున్న నేపథ్యంలో చింతకాని ఎస్ఐ జి.నరేష్ కు మహిళా భక్తులు అభినందనలు తెలిపారు పెట్రోలింగ్ లో భాగంగా నాగులవంచ శ్రీ కోదండ రామాలయంలో జరుగుతున్న గణపతి పూజా కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారులి డీజే లను నిషేధించి శబ్ద కాలుష్యాన్ని నివారించినందుకు ఎస్సై కు మహిళా భక్తులు అభినందనలు తెలిపారు

ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారులి . మహిళలు, భక్తులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీ నాయకుల సహకారంతో మండల వ్యాప్తంగా 100% డీజేలను అరికట్టామని ఎస్సై తెలిపారులి.

ఈకార్యక్రమంలో దేవాలయ చైర్మన్ ముత్తినేని వెంకటేశ్వర్లు, మాజీ చైర్మన్ నారగాని శ్రీనివాసరావు దేవాలయ కమిటీ సభ్యులు శిరసాని రమణ ప్రసాద్, వెచ్చ మగపతిరావు, వేముల కృష్ణ, పడిశాల మైసయ్యలి

గ్రామస్తులు ఆలస్యం బసవయ్య, సిలివేరు సైదులు, యల్లంపల్లి అప్పారావు, ఆలస్యం శ్రీనివాసరావు, గువ్వల వీరదాసు, మంకెన వెంకటేశ్వర్లు, ఏసు గోపయ్య,తుపాకుల ముత్తయ్య, మేకల సాయిబాబా,బెల్లంకొండ రాములు, బట్టు నారాయణ,మహిళా భక్తులు పాల్గొన్నారులి.

# మాతా శిశు సంరక్షణకు పెద్దపీట




- రిమ్స్‌లో అత్యాధునిక వైద్య సదుపాయాలతో ప్రత్యేక వార్డులు
- అగ్ని ప్రమాద మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా
- రిమ్స్‌ను సందర్శించి వైద్య సేవలు, భద్రతా ప్రమాణాలను సమీక్షించిన కలెక్టర్ రాజర్షి షా

**సికె.న్యూస్. ప్రతినిధి. ఆదిలాబాద్:** రిమ్స్ ఆసుపత్రిలో ఇటీవల నవజాత శిశువుల వార్డులో చోటుచేసుకున్న అగ్ని ప్రమాద ఘటన అత్యంత బాధాకరమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. ఇటువంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా ఆసుపత్రిలో భద్రతా ప్రమాణాలను మరింత పటిష్టం చేస్తున్నామని తెలిపారు. మాతా శిశు మరణాలను తగ్గించడంతో పాటు, నవజాత శిశువులకు అత్యుత్తమ వైద్య సేవలు స్థానికంగానే అందేలా రిమ్స్‌లో ప్రత్యేక ఏర్పాట్లను వేగవంతం చేస్తున్నట్లు వెల్లడించారు.

గురువారం చైల్డ్ ప్రొటెక్షన్ కమిషన్ సభ్యులతో కలిసి రిమ్స్‌ను సందర్శించిన కలెక్టర్, క్రిటికల్ కేర్ వార్డు, పీడియాట్రిక్స్ విభాగం, మొదటి అంతస్తులోని ఐసీయూ వార్డుతో పాటు పలు విభాగాలను పరిశీలించారు. ఎయిమ్స్ వైద్యులతో కలిసి చిన్నారులకు అందుతున్న వైద్య సేవలు, అందుబాటులో ఉన్న వైద్య పరికరాలు, సిబ్బంది పనితీరు, అత్యవసర వైద్య సదుపాయాలను సమీక్షించారు.

రిమ్స్ పీడియాట్రిక్స్ విభాగంలో నవజాత శిశువుల కోసం ఆధునిక వైద్య సదుపాయాలను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. తల్లులు, చిన్నారుల సౌకర్యార్థం మదర్ బెడ్స్‌తో పాటు ప్రత్యేక బెడ్లను ఏర్పాటు చేశామన్నారు. ఆక్సిజన్ లైనింగ్, బేబీ వార్మర్లు, సిపిఏపి సపోర్ట్, వెంటిలేటర్లు, ట్రాన్స్‌పోర్ట్ ఇన్‌క్యుబేటర్ వంటి అత్యాధునిక పరికరాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు.మొత్తం 34 బెడ్లను ఏర్పాటు చేయగా, 23 బెడ్లకు డైరెక్ట్ ఆక్సిజన్ సదుపాయం, 11 బెడ్లకు సిపిఏపి సపోర్ట్ అందుబాటులో ఉందన్నారు. మాతా శిశు వైద్య నిపుణులు, పీడియాట్రిషియన్లు, ప్రత్యేక శిక్షణ పొందిన స్టాఫ్ నర్సులు నిరంతరం అందుబాటులో ఉంటూ చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షిస్తారని తెలిపారు.

రిమ్స్ అగ్ని ప్రమాదంలో మృతి చెందిన ఐదుగురు చిన్నారుల కుటుంబాలకు ప్రభుత్వం తరపున రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెక్కులను అందజేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, అవసరమైన సహాయ సహకారాలను అందిస్తామని భరోసా ఇచ్చారు. అగ్ని ప్రమాద ఘటనపై సమగ్రంగా పరిశీలించేందుకు ప్రత్యేక మల్టీ డిసిప్లినరీ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆసుపత్రిలోని భద్రతా ప్రమాణాలను సమగ్రంగా పరిశీలించి, లోపాలను గుర్తించి అవసరమైన ముందస్తు చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.

రిమ్స్‌లో చికిత్స పొందుతున్న కొంతమంది చిన్నారులు కోలుకుని ఇప్పటికే డిశ్చార్జ్ అయ్యారని, మరికొందరు వైద్యుల నిరంతర పర్యవేక్షణలో ఆరోగ్యంగా, నిలకడగా ఉన్నారని కలెక్టర్ తెలిపారు. అత్యవసరంగా మెరుగైన వైద్యం అవసరమైన చిన్నారులను సింగిల్ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ ద్వారా హైదరాబాద్‌లోని ప్రముఖ ప్రైవేట్ ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నట్లు చెప్పారు. బుధవారం రాత్రి 15 మంది చిన్నారుల్లో ఏడుగురిని హైదరాబాద్‌కు సురక్షితంగా తరలించి మెరుగైన వైద్యం అందిస్తున్నామని తెలిపారు. హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్న చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ పర్యవేక్షిస్తున్నామని వివరించారు. మాతా శిశు సంరక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ, రిమ్స్‌లో వైద్య సేవల నాణ్యతతో పాటు భద్రతా ప్రమాణాలను మరింత మెరుగుపరుస్తామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

**బాధిత కుటుంబాలను చైల్డ్ ప్రొటెక్షన్ కమిషన్ సభ్యులు**

రిమ్స్ అగ్ని ప్రమాద ఘటనపై రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యులు మరిపెల్లి చందన, ప్రేమలత అగర్వాల్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సీతా దయాకర్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం వారు రిమ్స్‌ను సందర్శించి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. అనంతరం బాధిత కుటుంబాలను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు.

ప్రమాదంలో మృతి చెందిన చిన్నారుల కుటుంబాలకు ప్రభుత్వం ప్రకటించిన రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా అందజేతను వారు ప్రస్తావించారు. చికిత్స పొందుతున్న చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని మహిళా కమిషన్ నిరంతరం పర్యవేక్షిస్తుందని తెలిపారు.

అగ్ని ప్రమాద ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని అధికారులను ఆదేశించినట్లు వారు పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు మహిళా కమిషన్ తరపున పూర్తి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్, డీడబ్ల్యూఓ మిల్కా, బాలల సంరక్షణ అధికారి రాజేంద్రప్రసాద్, వైద్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుతో షార్ట్ సర్క్యూట్‌తో ఇంట్లో అగ్నిప్రమాదం

- పాక్షికంగా దెబ్బతిన ఇంటిని పరిశీలించిన
- మండల ఎంపీడీవో సూర్ణ ఆదర్శ్ గౌడ్
- మండల తహసిల్దార్ శ్రీనివాస్
- ఉమ్మడి మండలాల మాజీ జడ్పీటిసి ఇటిక్యాల కృష్ణ ప్రసాద్ యాదవ్





**సి కే న్యూస్ కొల్లాపూర్ ప్రతినిధి:** చిన్నంబావి మండల పరిధిలోని లక్ష్మీపల్లి గ్రామానికి చెందిన సంపంగి ఈశ్వర్ ఇంల్లు పిడుగుపాటుకు షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం సంభవించింది. ఈ విషయం తెలుసుకున్న ఉమ్మడి మండలాల మాజీ జడ్పీటిసి ఇటిక్యాల కృష్ణ ప్రసాద్ యాదవ్ ఉటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని చిన్నంబావి మండల ఎంపీడీవో మరియు తాహసిల్దార్ గారికి సమాచారం ఇచ్చి పిడుగుపాటుకు దెబ్బతిన్న సంపంగి ఈశ్వర్ ఇంటిని పరిశీలన చేశారు. విద్యుత్ వైర్లలో ఏర్పడిన షార్ట్ సర్క్యూట్ కారణంగా ఒక్కసారిగా మంటలు చెలరేగి ఇంట్లోని విద్యుత్ పరికరాలు, సామగ్రి దెబ్బతిన్నట్లు సమాచారం. అగ్ని ప్రమాదంతో ఇంట్లో కూలరు, వాషిం, ఇంట్లో విలువైన ఎలక్ట్రానిక్ పరికరాలు, గోడలు, కరెంటు వైర్లు బోర్డులు మీటరు పైభాగం తదితర ప్రాంతాలు పొగతో నల్లగా మారి పూర్తిగా దెబ్బతిన్నాయి. అదృష్టవశాత్తూ ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. అయితే ఇంట్లోని సామగ్రి, ఇతర ఆస్తులకు నష్టం వాటిల్లడంతో సుమారు రూ.3 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు బాధిత కుటుంబం తెలిపింది. పిడుగుపాటుకు ప్రాణనష్టం తప్పినా.. భారీ ఆస్తి నష్టం షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగిన ఈ ఘటనతో సంపంగి ఈశ్వర్ కుటుంబం తీవ్రంగా నష్టపోయింది. ప్రభుత్వం సంబంధిత అధికారులు స్పందించి ఘటనను పరిశీలించి, నష్టాన్ని అంచనా వేసి బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## గణపతి నిమజ్జనంలో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

- ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి
- అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన డీజేలు, సౌండ్ సిస్టమ్‌లపై కేసులు
- కాచ్కంటి, భరంపూర్ గ్రామాల్లో డీజేలు, వాహనాలు సీజ్
- 30 పోలీస్ యాక్ట్, సుప్రీంకోర్టు మార్గదర్శకాలు తప్పనిసరిగా పాటించాలి

**సికె.న్యూస్. ప్రతినిధి.ఆదిలాబాద్ :** గణపతి నిమజ్జన ఉత్సవాలు ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు పోలీసులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి తెలిపారు. నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా అనుమతి లేకుండా డీజేలు ఏర్పాటు చేసి అధిక శబ్దంతో ప్రజలకు అసౌకర్యం కలిగిస్తూ, ప్రజా ప్రశాంతతకు భంగం కలిగించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.సెప్టెంబర్ 23న కాచ్కంటి గ్రామంలో గణపతి నిమజ్జన బందోబస్తు సందర్భంగా అనుమతి లేకుండా వాహనంలో డీజే సౌండ్ సిస్టమ్ ఏర్పాటు చేసి అధిక శబ్దంతో వినియోగిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. పోలీసు సిబ్బంది ఫిర్యాదు మేరకు డీజే యజమాని వావల్కర్ కళ్యాణ్, ం/శీ యాదవ్‌పై ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టారు.అదేవిధంగా తలమడుగు పోలీస్ స్టేషన్ పరిధిలోని భరంపూర్ గ్రామంలో గణపతి నిమజ్జన ఉత్సవాల సందర్భంగా రెండు గణపతి మండపాల మధ్య డీజే సౌండ్‌పై పోటీ ఏర్పడి, గొడవలకు దారితీసే పరిస్థితులు ఏర్పడినట్లు పోలీసులు గుర్తించారు. పోలీసుల ఆదేశాలను ఉల్లంఘిస్తూ డీజేలు నిర్వహిస్తున్న ముగ్గురిపై కేసు నమోదు చేసి, రెండు డీజే సౌండ్ సిస్టమ్‌లతో పాటు బొలెరో మ్యాక్స్ వాహనాన్ని సీజ్ చేశారు.గణపతి నిమజ్జన ఉత్సవాల సందర్భంగా డీజేలు ఏర్పాటు చేయాలంటే ముందస్తు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని డీఎస్పీ స్పష్టం చేశారు. 30 పోలీస్ యాక్ట్, సుప్రీంకోర్టు మార్గదర్శకాలను ఉల్లంఘిస్తూ అధిక శబ్దంతో డీజేలు నిర్వహించడం, పోలీసుల సూచనలు పాటించకపోవడం, ఇతర మండపాలతో పోటీకి దిగడం లేదా గొడవలకు దారితీసే విధంగా వ్యవహరించడం వంటి చర్యలను ఉపేక్షించబోమని తెలిపారు.ప్రజలందరూ పోలీసులకు సహకరిస్తూ గణపతి నిమజ్జన కార్యక్రమాలను భక్తి భావంతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆదిలాబాద్ హెచ్చరించారు.




## బీరం హర్షవర్ధన్‌రెడ్డిని పరామర్శించిన

- అయ్యవారిపల్లి బీఆర్ఎస్ నాయకులు
- బీరం లక్ష్మారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు



**సీకే న్యూస్ కొల్లాపూర్ ప్రతినిధి :** పితృవియోగంతో బాధలో ఉన్న కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డిని అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పరామర్శించారు. ఈ సందర్భంగా సింగోటం గ్రామంలో ఏర్పాటు చేసిన క్రీ.శే. బీరం లక్ష్మారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు. బీరం లక్ష్మారెడ్డి మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. "లక్ష్మారెడ్డి సేవలు చిరస్మరణీయం" బీరం లక్ష్మారెడ్డి మృతి కుటుంబానికే కాకుండా ఆయనతో అనుబంధం ఉన్న వారందరికీ తీరని లోటని నాయకులు పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అయ్యవారిపల్లి గ్రామ టిఆర్ఎస్ ప్రెసిడెంట్ నాగమద్దిలేటి, సీనియర్ నాయకులు శివశేఖర్, జక్కుల గణేష్, జక్కుల కృష్ణ, ఆర్ రాజు, నాగిరెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, రంజిత్ కుమార్ అయ్యవారిపల్లి గ్రామ బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.ం

## మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డిని పరామర్శించిన

- మియ్యపూర్ గ్రామ బీఆర్ఎస్ నాయకులు
- బీరం లక్ష్మారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు







**సీకే న్యూస్ కొల్లాపూర్ ప్రతినిధి :** పితృవియోగంతో బాధలో ఉన్న కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డిని మియ్యపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పరామర్శించారు. ఈ సందర్భంగా సింగోటం గ్రామంలో ఏర్పాటు చేసిన క్రీ.శే. బీరం లక్ష్మారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మియ్యపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు. బీరం లక్ష్మారెడ్డి మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. "లక్ష్మారెడ్డి సేవలు చిరస్మరణీయం" బీరం లక్ష్మారెడ్డి మృతి కుటుంబానికే కాకుండా ఆయనతో అనుబంధం ఉన్న వారందరికీ తీరని లోటని నాయకులు పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మియ్యపూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ సుధాకర్ రెడ్డి, పుల్లారెడ్డి, శివశంకర్, పెద్ద బీరయ్య, పవన్ కుమార్, గనుకొండ రాజు, క్యాతూరు భాస్కర్, శివ, జీవన్ రెడ్డి, శంకర్, రాము, మియాపూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రిమ్స్ అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి రూ.50 వేల ఆర్థిక సాయం

ఆధినేత్రి కవితక్క ఆదేశాలతో బాధిత కుటుంబాన్ని పరామర్శించిన శ్రీ రాథోడ్ బాపురావు



**సికె.న్యూస్. బజార్హత్నూర్ ఆదిలాబాద్:** ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలో చోటుచేసుకున్న బోథ్ నియోజకవర్గం బజార్హత్నూర్ మండలం శ్యామ్ రావు గూడా గ్రామం అగ్నిప్రమాదంలో చిన్నారిని కోల్పోయిన ఇస్రూ నాగుబాయి దంపతులను తమ కుటుంబాన్ని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు ,బోథ్ మాజీ ఎమ్మెల్యే శ్రీ రాథోడ్ బాపురావు గారు పరామర్శించారు. తెలంగాణ రక్షణ సేన ు=ూ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు అధినేత్రి కల్వకుంట్ల కవితక్క ఆదేశాల మేరకు ఆయన బాధిత కుటుంబం స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. చిన్నారిని కోల్పోయిన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన శ్రీ రాథోడ్ బాపురావు ఈ క్లిష్ట సమయంలో కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. బాధిత కుటుంబానికి అవసరమైన లిసహాయ సహకారాలను అందించేందుకు తమ పార్టీ తరఫున కృషి చేస్తామని పేర్కొన్నారు. రిమ్స్ ఆసుపత్రిలో చోటుచేసుకున్న అగ్నిప్రమాద ఘటనపై శ్రీ రాథోడ్ బాపురావు గారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.విరితో పెద్దలు ఆదిలాబాద్ అసెంబ్లీ ఇంచార్జ్ వేణు గోపాల్ యాదవ్ మరియు ఖానాపూర్ అసెంబ్లీ ఇంచార్జ్ మెస్రం దయాకర్ మరియు సీనియర్ నాయకులు ఎతీ అంకుష్ సంతోష్ మాంజిరం తండా మాజీ సర్పంచ్ కైలాష్ సింగ్ ు=ూ పార్టీ సోనాల మండల్ కన్వీనర్ రామయి సదానందం దయాకర్ మరియు గ్రామ పటేల్ గ్రామ పెద్దలు యువకులు ు=ూ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## గణేష్ నిమజ్జనంలో అపశృతి యువకుడు గల్లంతు



సెప్టెంబర్ 24 సీ కే న్యూస్ చేగుంట (మసాయిపేట) నిమజ్జనంలో అపశృతి చోటు చేసుకుంది యువకుడు గల్లంతు అయిన సంఘటన మెదక్ జిల్లా మసాయిపేటలో పట్టణ కేంద్రం లో గురువారం తెల్లవారుజామున చోటుచేసుకుంది, పట్టణ కేంద్రం లో రాత్రి వినాయకుని నిమజ్జన కోసం హల్దీ వాగు కు తీసుకువెళ్లారు, వినాయక నిమజ్జనం అనంతరం ఉదయం 3 గంటల సమయంలో హల్దీ కాలువలో దిగిన పట్టణ నికి చెందిన కమిండ్ల గణేష్ (35) గల్లంతయ్యారు. దీంతో స్థానికులు చేగుంట పోలీసులకు సమాచారం అందించారు. చేగుంట ఎస్ ఐ చైతన్య కుమార్ రెడ్డి వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని,గజ ఈతగాళ్ల సహాయంతో కాలువలో గాలింపు చర్యలు చేపట్టారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మధిరలో

- దోస్త్ -2026-27 స్పాట్ అడ్మిషన్లు
- సెప్టెంబర్ 24, 25 తేదీలలో స్పాట్ అడ్మిషన్లు
- సెప్టెంబర్ 28, 29 తేదీలలో వన్‌టైమ్ స్పెషల్ స్పాట్ అడ్మిషన్లు




మధిర సెప్టెంబర్ 24(సికె న్యూస్)ప్రతినిధి.ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మధిరలో దోస్త్ – 2026–27లో మిగిలి ఉన్న ఖాళీ సీట్ల భర్తీకి సంబంధించి స్పాట్ అడ్మిషన్లు సెప్టెంబర్ 24, 25 తేదీలలో, అలాగే వన్‌టైమ్ స్పెషల్ స్పాట్ అడ్మిషన్లు సెప్టెంబర్ 28, 29 తేదీలలో నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. రవీంద్రారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆసక్తి ఉన్న అభ్యర్థులు సంబంధిత తేదీలలో కళాశాలకు నేరుగా హాజరై ఒరిజినల్ సర్టిఫికేట్లతో ధృవీకరణ (వెరిఫికేషన్ ) చేయించుకోవాలని తెలిపారు. ఒరిజినల్ సర్టిఫికేట్ల ధృవీకరణ లేకుండా స్పాట్ అడ్మిషన్లకు అనుమతించబడదని పేర్కొన్నారు.వన్‌టైమ్ స్పెషల్ స్పాట్ అడ్మిషన్లలో ముందుగా లోకల్ అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని, లోకల్ అభ్యర్థులు అందుబాటులో లేనప్పుడు మిగిలిన సీట్లను నాన్–లోకల్ అభ్యర్థులకు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే ఏదైనా కళాశాలలో అడ్మిషన్ పొందిన అభ్యర్థులు స్పాట్ అడ్మిషన్లకు పరిగణించబడరని స్పష్టం చేశారు.

అభ్యర్థులు ఎస్. ఎస్. సి మార్కుల మెమో, ఇంటర్మీడియట్ లేదా సమానమైన సర్టిఫికెట్, ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్ (టి. సి), స్టడీ సర్టిఫికెట్లు ఒరిజినల్స్‌తో పాటు, వర్తించే సందర్భంలో కుల, ఆదాయ, నివాస మరియు బ్రిడ్జ్ కోర్స్ సర్టిఫికెట్లు తీసుకురావాలని సూచించారు.

స్పాట్ అడ్మిషన్ల ద్వారా చేరిన అభ్యర్థులకు ఫీస్ రీయింబర్సుమెంట్ వర్తించదని పేర్కొన్నారు.ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మధిరలో పీహెచ్‌డీ, సెట్,నెట్ అర్హతలు కలిగిన అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం నాణ్యమైన విద్యను అందిస్తున్నదని ప్రిన్సిపాల్ తెలిపారు. మరిన్ని వివరాల కోసం కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. రవీంద్రారెడ్డి (9440257256), వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి జి. అరుణ (9441786508), దోస్త్ సమన్వయకర్త డా. ఎస్. ఇందిర (9553359879), డా. పి. సుజాత (9177734879)లను సంప్రదించాలని కోరారు.

# అనారోగ్యంతో చిన్నారి మృతి

- గద్వాల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్డ (టీజీ ఎస్ జి డి సి ఎఫ్ ఎల్) శ్రీమతి సరితమ్మ నివాళులు



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :గద్వాల నియోజకవర్గం, జమ్మిచేడ్ గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిమోజి మనవరాలు ఈరోజు అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న సరిత తిరుపతయ్య వెంటనే బాధిత కుటుంబాన్ని పరామర్శించి, చిన్నారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. చిన్నారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు. చిన్నారి మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, గ్రామ నాయకులు, టౌన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నాయకుడి నమ్మకం.. కార్యకర్త నిబద్ధత



సికె.న్యూస్.బోథ్

బోథ్ కాంగ్రెస్‌లో ఆదర్శ అనుబంధంగా గజేందర్––మహేందర్ ప్రయాణం

బోథ్: రాజకీయాల్లో పదవులు రావడం, పోవడం సహజం. కానీ నాయకుడి నమ్మకాన్ని గెలుచుకుని, పార్టీ కోసం అంకితభావంతో పనిచేసే కార్యకర్తకు లభించే గుర్తింపు ఎప్పటికీ ప్రత్యేకమైనదే. బోథ్ కాంగ్రెస్ నియోజకవర్గంలో ఆదే గజేందర్––కుర్మే మహేందర్ అనుబంధం ఇందుకు ఒక ఉదాహరణగా నిలుస్తోంది.

**చిన్న స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి బాధ్యతల వరకు..**

నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆదే గజేందర్ గారి ప్రోత్సాహంతో, పార్టీపై నమ్మకంతో కుర్మే మహేందర్ ఎన్నో ఏళ్లుగా చురుకుగా పనిచేస్తున్నారు. సాధారణ కార్యకర్తగా ప్రారంభమైన ఆయన రాజకీయ ప్రస్థానం, నేడు టీపీసీసీ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులుగా, నిర్మల్ జిల్లా ఎస్సీ సెల్ కమిటీ ఇంచార్జిగా బాధ్యతలు చేపట్టే స్థాయికి చేరింది.

పార్టీ అప్పగించిన ప్రతి బాధ్యతను అంకితభావంతో నిర్వహించిన మహేందర్ మొదట బోథ్ మండల కన్వీనర్‌గా చురుకైన పాత్ర పోషించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ బీ–ఫామ్‌పై ఎంపీటీసీగా విజయం సాధించారు. ఆయన సేవలను గుర్తించిన పార్టీ, ఆయన సతీమణి కుర్మే అన్నపూర్ణకు కూడా కాంగ్రెస్ మద్దతు అందించగా, ఆమె సర్పంచ్‌గా ఎన్నికయ్యారు.

కుటుంబ సమేతంగా పార్టీ కోసం పనిచేస్తూ, నాయకత్వంపై విశ్వాసంతో ముందుకు సాగడం మహేందర్ కుటుంబ రాజకీయ ప్రయాణంలో ప్రత్యేకతగా నిలిచింది.

**గజేందర్ నమ్మకం.. మహేందర్ కష్టం**

తనను నమ్ముకున్న కార్యకర్తలను ప్రోత్సహించడం, వారి సామర్థ్యాలను గుర్తించి ఉన్నత బాధ్యతల్లోకి తీసుకురావడం నాయకత్వంలో ముఖ్యమైన లక్షణమని కాంగ్రెస్ శ్రేణులు పేర్కొంటున్నాయి. ఆదే గజేందర్ ప్రోత్సాహానికి అనుగుణంగా కుర్మే మహేందర్ తన కష్టపడి పనిచేసే తత్వంతో బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నారని తెలిపారు.

బోథ్ నియోజకవర్గంలో ఎస్సీ వర్గాల సమస్యలు, అభివృద్ధి అంశాలతో పాటు కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతానికి ఇద్దరూ కలిసి పనిచేయడం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపుతోందని నాయకులు పేర్కొన్నారు.

**కుర్మే మహేందర్ మాట్లాడుతూ..**

“పార్టీని, నాయకుడు ఆదే గజేందర్ గారిని నమ్ముకుని పనిచేస్తే తగిన గుర్తింపు లభిస్తుందనే నమ్మకాన్ని ఈ బాధ్యత మరింత బలపరిచింది. నాకు ఈ అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీకి, నన్ను ఎల్లప్పుడూ ప్రోత్సహించిన ఆదే గజేందర్ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు. రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతానికి మరింత కష్టపడి పనిచేస్తాను” అని కుర్మే మహేందర్ తెలిపారు.

ఆదే గజేందర్ ప్రోత్సాహం, కుర్మే మహేందర్ అంకితభావం కలిసిన ఈ ప్రయాణం బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతోందని నాయకులు, కార్యకర్తలు పేర్కొన్నారు.

# మధిర 100 పడకల ఆసుపత్రిపై రాజకీయం కాదు...

- ప్రజలకు ఉపయోగపడే ప్రశ్నలు అడగండి!,,అబ్దుల్ ఖురేష్ బిఆర్ఎస్
- లీకేజీ పేరుతో ఆసుపత్రి నిర్మాణంపై ఆరోపణలు చేసే ముందు అసలు విషయం తెలుసుకోవాలి.
- ఏసి ఏర్పాటు కోసం చేసిన పనులు, పార్టిషన్లలో మార్పులు, ప్లంబింగ్ పనుల సమయంలో ఏర్పడిన చిన్న చిన్న రంధ్రాల ద్వారా వర్షపు నీరు రావడం వంటి నిర్వహణ సమస్యను పట్టుకుని మొత్తం ఆసుపత్రి నిర్మాణమే నాణ్యత లేనిదని ప్రచారం చేయడం ఎంతవరకు సమంజసం?
- మీకు నిజంగా 100 పడకల ఆసుపత్రిపై ప్రేమ ఉంటే...




మధిర సెప్టెంబర్ 24(సిక్ న్యూస్)ప్రతినిధి. పేషెంట్లకు అవసరమైన బ్లడ్ టెస్ట్ మెషీన్లు ఏర్పాటు చేయించండి.
ఎం ఆర్ ఐ స్కాన్ ఏర్పాటు చేయించండి.
సిటీ స్కాన్ ఏర్పాటు చేయించండి.
అత్యవసర వైద్య సేవలను మరింత బలోపేతం చేయండి.
అదే నిజమైన ప్రజాసేవ.

ముందు మీ ప్రభుత్వంలో ఆసుపత్రిలోని సమస్యలను కూడా పరిశీలించండి

ఆసుపత్రిలో అందిస్తున్న భోజనం నాణ్యతపై, మజ్జిగ తదితర ఆహార సరఫరాపై, అలాగే ఫుడ్ టోకెన్లు ఇచ్చే విధానంపై రోగులు లేదా వారి కుటుంబ సభ్యుల నుంచి ఏవైనా ఫిర్యాదులు ఉంటే వాటిని కూడా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నిజానిజాలు తేల్చాలి.ఆధారాలు ఉంటే చర్యలు తీసుకోవాలి. ఆధారాలు లేకపోతే ఆరోపణలు చేయకూడదు.

ఎందుకంటే మధిర 100 పడకల ఆసుపత్రికి ఎక్కువగా వచ్చే వారు పేద, సామాన్య కుటుంబాల ప్రజలే. వారికి నాణ్యమైన వైద్యం, నాణ్యమైన ఆహారం, గౌరవప్రదమైన సేవలు అందడం అత్యంత ముఖ్యం.

ఈ విషయాలను కూడా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లండి!

ఆసుపత్రి భవనం గురించి మాత్రమే కాకుండా --- రోగులకు అందుతున్న వైద్యం, ల్యాబ్ సదుపాయాలు, భోజనం, సిబ్బంది, అత్యవసర సేవలు అన్నింటినీ సమగ్రంగా పరిశీలించండి.

నిర్మాణంలో నిజంగానే నాణ్యత లోపాలు ఉన్నాయని అనుమానం ఉంటే...
మీ ప్రభుత్వమే అధికారంలో ఉంది కదా!
వెంటనే పూర్తిస్థాయి విచారణ వేయండి.
కాంట్రాక్టర్ బాధ్యత ఏంటి?
ఇంజినీరింగ్ అధికారుల బాధ్యత ఏంటి?
నిర్వహణలో లోపం ఎక్కడ జరిగింది?
మొత్తం విచారణ చేయించండి. నిజం బయటకు రావాలి.
ఆధారాలు లేకుండా... నిజానిజాలు తెలుసుకోకుండా... ప్రజల్లో అపోహలు, భయాలు కలిగించేలా ప్రచారం చేయడం సమాజానికి మంచిది కాదు.
ఏదైనా సమస్య ఉంటే ఆధారాలతో మాట్లాడాలి, అధికారులను ప్రశ్నించాలి, పరిష్కారం కోసం ఒత్తిడి చేయాలి.
మధిర ప్రజలకు కావాల్సింది ఆరోపణలు కాదు --- పూర్తి స్థాయి వైద్య సదుపాయాలు.
రాజకీయం కాదు --- ప్రజలకు ఉపయోగపడే చర్యలు కావాలి.
మధిర నియోజవర్గ ప్రజలకు కోరుకుంటున్నాను.

## న్యాయవాదుల సమస్యలు పరిష్కరించాలని భువనగిరి కోర్టులో నిరసన.




సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 24.జూనియర్ న్యాయవాదులకు నెలకు రూ.10 వేల స్టైపెండ్ ఇవ్వాలి: ఐలు జిల్లా అధ్యక్షులు బొల్లపల్లి కుమార్

భువనగిరి, సెప్టెంబర్ 23: ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) జాతీయ కౌన్సిల్ పిలుపు మేరకు న్యాయవాదుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం భువనగిరి కోర్టు వద్ద న్యాయవాదులు నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఐలు యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు బొల్లపల్లి కుమార్, భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్. విద్యాసాగర్ మాట్లాడుతూ న్యాయవాదుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. న్యాయవాదులకు రూ.25 లక్షల వరకు మరణ, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, రూ.5 లక్షల వరకు వైద్య సహాయం అందించాలని కోరారు. జూనియర్ న్యాయవాదులకు కనీసం ఐదు సంవత్సరాలపాటు నెలకు రూ.10,000 స్టైపెండ్ అందించాలని డిమాండ్ చేశారు.న్యాయవ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న న్యాయవాదుల సంక్షేమాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాధాన్యతగా తీసుకోవాలని వారు కోరారు. న్యాయవాదుల సంక్షేమానికి అవసరమైన చర్యలను వెంటనే చేపట్టాలని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. డిమాండ్ల సాధన కోసం న్యాయవాదులు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐలు జిల్లా కోశాధికారి బొడ్డు కిషన్, ఎన్. విద్యాసాగర్, ఎస్. శ్రీకాంత్, సి.హెచ్. రజని, బి. హరినాథ్, బొమ్మ వెంకటేష్, ఎస్. శారద, వై. ప్రవీణ్, పి. రామ్‌రెడ్డి, బి. నరేష్, ఎం. చంద్రశేఖర్ రెడ్డి, సి.హెచ్. రవి, సి.హెచ్. రవికుమార్, గురుమూర్తి, గాయత్రి తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## దెందుకూరు లో కొలువైన బాల గణేష్ విగ్రహాన్ని సందర్శించి పూజలు నిర్వహించినమధిర రూరల్ సీఐ డి మధు..



మధిర సెప్టెంబర్ 24(సికె న్యూస్)ప్రతినిధి.మధిర మండల పరిధిలోని దెందుకూరు గ్రామంలో శ్రీబాల గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాధుని మధిర రూరల్ సిఐ డిమధు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీబాల గణేష్ యూత్ అధ్యక్షులు అయితం వెంకటేశ్వరావు గ్రామ సర్పంచ్ పగిడిపల్లి శ్రీనివాసరావు గ్రామ పెద్దలు గుర్రం రామారావు దొంగర వేణుబాబు, శ్రీ బాల గణేష్ అసోసియేషన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## వర్షపు నీటి సమస్యకు తక్షణ పరిష్కారం

- జిలుగుమాడులో బుర్రలు ఏర్పాటు చేయించిన మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత








మధిర సెప్టెంబర్ 24(సికె న్యూస్)ప్రతినిధిమధిరగత రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలతో జిలుగుమాడు గ్రామంలో వర్షపు నీరు వెళ్లేందుకు మార్గం లేక ఇళ్లలోకి చేరుతున్న విషయాన్ని ఎనిమిదో వార్డ్ కౌన్సిలర్ యన్నం కోటేశ్వరరావు,ఒకటో వార్డు కౌన్సిలర్ దోర్నాల శిరీష––వెంకట రవి మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత రామనాథం దృష్టికి తీసుకెళ్లారు.వెంటనే స్పందించిన మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత జేసీబీ సహకారంతో ప్రత్యేక చొరవ తీసుకుని అవసరమైన చోట బుర్రలు ఏర్పాటు చేయించి, వర్షపు నీరు సులభంగా వెళ్లేలా చర్యలు చేపట్టారు.సమస్యను వెంటనే పరిష్కరించిన చైర్‌పర్సన్ సామినేని సుజాత రామనాథం కి, కౌన్సిలర్లు యన్నం కోటేశ్వరరావు గారికి, దోర్నాల శిరీష––వెంకట రవి, గార్లకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎన్నికల సంఘం స్వతంత్రతను కాపాడాలి.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 24.

భువనగిరిలో ూ×ాఖ సభ్యత్వ నమోదు

--ూ×ాఖ రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి

భువనగిరి, సెప్టెంబర్ 24: భారత ఎన్నికల సంఘం స్వతంత్రత, నిష్పక్షపాతత్వం, సమగ్రత, జవాబుదారీతనాన్ని కాపాడేందుకు తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ూ×ాఖ) తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి అన్నారు. భువనగిరిలో ూ×ాఖ సభ్యత్వ నమోదు కార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడారు.ఇటీవల ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (ా×=) ప్రక్రియతో పాటు ఎన్నికల సంఘం పనితీరుపై వెలువడుతున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయని వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. సెప్టెంబర్ 22న ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ప్రచురించిన కథనాన్ని ప్రస్తావిస్తూ, ప్రధాన ఎన్నికల కమిషనర్ తీసుకున్న పలు నిర్ణయాలపై మిగిలిన ఇద్దరు ఎన్నికల కమిషనర్లు గత పది నెలల్లో కనీసం 14 సందర్భాల్లో అధికారికంగా అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు వార్తల్లో పేర్కొన్నారని తెలిపారు.ఓటర్ల నమోదు, ఓటర్ల పేర్ల తొలగింపు, పునరుద్ధరణ, ఓటర్ల జాబితాల భద్రత వంటి కీలక అంశాల్లో నిర్ణయాలపై వస్తున్న ఆరోపణలు ఎన్నికల సంఘం స్వతంత్రత, పారదర్శకతపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయని అన్నారు. స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికలే ప్రజాస్వామ్యానికి పునాది అని పేర్కొన్నారు.

ఎన్నికల కమిషనర్ల ఎంపిక కమిటీలో కేంద్ర కేబినెట్ మంత్రికి బదులుగా భారత ప్రధాన న్యాయమూర్తి (జజీ×)ని చేర్చే విధంగా 2023 చట్టాన్ని సవరించాలని ూ×ాఖ తరఫున డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల సంఘం స్వతంత్రత, గౌరవం, జవాబుదారీతనాన్ని కాపాడేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీనామా చేయాలని ూ×ాఖ డిమాండ్ చేస్తున్నట్లు వెంకట్ రెడ్డి తెలిపారు. లేనిపక్షంలో రాజ్యాంగం, చట్ట నిబంధనల ప్రకారం పదవి నుంచి తొలగించ

## తను వెళ్లే స్కూల్ బస్సు ఢీకొని, విద్యార్థినీ మృతి,

సెప్టెంబర్ 24, సీ కే న్యూస్ చేగుంట : (చిన్న శంకరంపేట)చిన్న శంకరంపేట మండల్ జంగరాయి గ్రామానికి చెందిన బొమ్మరబోయిన కీర్తన, తండ్రి క్రిష్ణ కీర్తన చదువు యూకేజీ వయస్సు 7 సం, చిన్న శంకరంపేట పట్టణంలో సరస్వతి విశ్వవిద్యాలయంలో యూకేజీ చదువుతుంది, బుధవారం సాయంత్రం తిరిగి ఇంటికి ప్రయాణం లో చేయగా ప్రమాదవశత్తు 4 గంటల సమయంలో అమ్మాయినీ బస్సు దింపి, తిరిగి ప్రయాణంలో వస్తున్నప్పుడు, ప్రమాదం జరిగింది, బస్సు టైరు తలపై ఎక్కి పోవడంతో తలకు తీవ్రమైన గాయాలు అవడంతో హుటా హుటిన హైదరాబాద్ హాస్పిటల్ కు తరలిస్తుండగా తూప్రాన్ మార్గ మధ్య ప్రాంతంలో మరణించినట్టు తెలిపారు, ఈ సంఘటన గ్రామ ప్రజలను కుటుంబ సభ్యులను కలచివేసింది,



## నాగులవంచ బండిరేవు వద్ద వరద ఉధృతి.. రాకపోకలు బంద్.

శాశ్వత వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని స్థానికుల విజ్ఞప్తి.



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.నాగులవంచ నుంచి రైల్వే కాలనీ, పాతర్లపాడు, రామాపురం గ్రామాలకు వెళ్లే ప్రధాన మార్గంలో ఉన్న నాగులవంచ బండిరేవు వద్ద వరద ప్రవాహం పెరగడంతో రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.గత రెండు సంవత్సరాలుగా వర్షాకాలంలో ఇదే పరిస్థితి పునరావృతమవుతున్నప్పటికీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాగు ఉధృతంగా ప్రవహించే సమయంలో రహదారిపై రాకపోకలు నిలిచిపోవడంతో విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, అత్యవసర సేవల కోసం వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చొరవ తీసుకుని నాగులవంచ బండిరేవు వద్ద శాశ్వత వంతెన నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని స్థానికులు కోరుతున్నారు. ప్రతి వర్షాకాలంలో ఎదురవుతున్న ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపితే నాగులవంచతో పాటు రైల్వే కాలనీ, పాతర్లపాడు, రామాపురం గ్రామాల ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని వారు పేర్కొంటున్నారు.

## పేదవాడు, పెద్దవాడు అని తేడా లేకుండా - మనిషి పుట్టిన కాడ నుంచి చనిపోయే దాకా -

# విద్య, వైద్యం, ఉపాధి అన్ని - ప్రభుత్వమే చూసుకోవాలి.

**బెజవాడ రవి**

**సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు**

మధిర సెప్టెంబర్ 24(సికె న్యూస్)ప్రతినిధి. క్యాన్సర్ ఆయుర్వేద ఔషధాన్ని రూ.2700 ఔషధాన్ని - రూ.27,000 కు - ఎలా విక్రయిస్తారు ?

న్యూఢిల్లీ - సెప్టెంబర్ 22 - సుప్రీంకోర్టులో - జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా గారి ధర్మాసనం విచారణ.

కోర్టు చెప్పిన మాట - "క్యాన్సర్ కు సంబంధించిన కొన్ని అత్యవసర మందులు కంపెనీ నుండి రిటైలర్ కు రూ.2,700 కే వస్తున్నాయి - కానీ పేషెంట్ కు రూ.27,000 కు అమ్ముతున్నారు. ఇది పట్టపగలు సాగిస్తున్న ఆమానుష దోపిడీ. రోగులు చికిత్స కోసం నగలు, ఇళ్ళు కూడా అమ్ముకుంటున్నారు. చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మౌనంగా ఎందుకు ఉన్నారు? ఈ భారం చివరికి పన్ను చెల్లింపుదారుల పైన కూడా పడుతుంది. అన్ని ప్రాణాధార మందుల ధరలను నియంత్రణ లోకి తేవాలి" - అని ఆగ్రహం వ్యక్తం చేసింది.

ఇది ఒక మందు కథ కాదు - మన వ్యవస్థ మొత్తం రోగం.

జీఎస్టీ విధానం - ప్రస్తుతం ఎలా ఉంది?

జీఎస్టీ 2.0 - 22 సెప్టెంబర్ 2025 నుండి - కొత్త విధానం - పాత 12% మరియు 28% స్లాబులు రద్దు.

**ప్రస్తుత స్లాబులు:**

- 0 : పచ్చి కూరగాయలు, పాలు, గుడ్లు, పప్పులు, రొట్టె, 33 ప్రాణాధార క్యాన్సర్ మందులు, వ్యక్తిగత హెల్త్ మరియు లైఫ్ ఇన్సూరెన్స్
- 5% : ప్యాకేజ్డ్ ఫుడ్, టీ, కాఫీ, ఉప్పు, సబ్బు, షాంపూ, మందులు, మెడికల్ పరికరాలు, ఎరువులు
- 18% : మొబైల్ ఫోన్లు, టీవీ, ఏసీ, ఫ్రిజ్, చిన్న కార్లు, సిమెంట్, రెస్టారెంట్, ఐటీ సర్వీసులు
- 40% : లగ్జరీ కార్లు, కూల్ డ్రింక్స్, పాన్ మసాలా, తంబాకు, సిగరెట్, హై-సీసీ బైకులు
- ప్రత్యేకం : బంగారం, వెండి - 3%

ప్రజల ప్రశ్న - అన్నిటి మీద జీఎస్టీ వేస్తున్నారు కదా - మరి పెట్రోల్, డీజిల్, మద్యం మీద జీఎస్టీ ఎందుకు వేయడం లేదు? - జవాబు - ఇవి జీఎస్టీ లోకి వస్తే కేంద్రం, రాష్ట్రం - పన్ను తగ్గించాల్సి వస్తుంది - అందుకే బయట ఉంచారు.

2. పెట్రోల్, డీజిల్ పై - అసలు దోపిడీ

పెట్రోల్, డీజిల్ జీఎస్టీ లో లేవు - వీటి మీద సెంట్రల్ ఎక్సైజ్ ం రాష్ట్ర వ్యాట్ ఉంటుంది.

సెంట్రల్ ఎక్సైజ్ - పెట్రోల్ పై దాదాపు రూ.11.90 నుండి రూ.19.90 వరకు, డీజిల్ పై రూ.7.80 నుండి రూ.15.80 వరకు - కాలానుగుణంగా మారుతుంది.

రాష్ట్ర వ్యాట్ - తెలంగాణలో - పెట్రోల్ పై 35.20%, డీజిల్ పై 27% - దేశంలోనే అత్యధికం.

హైదరాబాద్ లో పెట్రోల్ రూ.107, డీజిల్ రూ.95 దాటింది - దీనిలో 38% నుండి 50% - పన్నులే.

లెక్క -

- సామాన్యుడు 100 రూపాయలు పెట్రోల్ కొడితే - దాదాపు 50 రూపాయలు - కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పన్నుగా వెళుతుంది. పైన టైర్ కొంటే 18% జీఎస్టీ, స్పేర్ పార్ట్ కొంటే 18% జీఎస్టీ.
- ఆటో డ్రైవర్ రోజు 5 లీటర్లు డీజిల్ వాడితే - రూ.480 లో - రూ.200 పైనే పన్నుగా పోతుంది. ప్రస్తుతం రెండు రాష్ట్రాలలో ఫ్రీ బస్సుల వల్ల గిరాకీ తక్కువ - ఇంటికి తీసుకెళ్లేది తక్కువ - అయినా పన్ను కట్టాల్సిందే. బాధలు తట్టుకోలేక సాయంత్రం క్వార్టర్ తాగితే - దాని మీద 70% నుండి 80% - మద్యం ఎక్సైజ్ పన్ను - మళ్ళీ ప్రభుత్వానికి.
- లారీ డ్రైవర్ ఒక ట్రిప్ కిరాయి రూ.30,000 ఉంటే - డీజిల్ రూ.20,000 - దానిలో దాదాపు రూ.8,000 - డీజిల్ ట్యాక్స్ గా కేంద్ర, రాష్ట్రానికి. తర్వాత మూడు నెలలకు ఒకసారి క్వార్టర్లీ ట్యాక్స్, ప్రతి టోల్ గేట్ దగ్గర టోల్, సంవత్సరానికి ఇన్సూరెన్స్ - దాని మీద మళ్ళీ జీఎస్టీ.

రైతు దగ్గర ఉల్లిగడ్డ రూ.2, పుచ్చకాయ రూ.3 - ఇక్కడ మార్కెట్ లో రూ.20 - ఎందుకు? - డీజిల్ మీద పన్ను,





ట్రాన్స్పోర్ట్, టోల్ వల్లనే. గతంలో రూ.90 ఉన్న పామాయిల్ ఇప్పుడు రూ.140 - రూ.150.

3. ఫైనాన్స్ తీసుకుంటే - దాని మీద కూడా పన్ను

ఒక సామాన్యుడు బండి కోసం, ఆటో కోసం, లారీ కోసం ఫైనాన్స్ తీసుకుంటే - వడ్డీ కాక - ప్రాసెసింగ్ ఫీజు మీద 18% జీఎస్టీ, డాక్యుమెంటేషన్ ఛార్జీల మీద 18% జీఎస్టీ, ఇన్సూరెన్స్ మీద జీఎస్టీ, లేట్ పేమెంట్ అయితే పెనాల్టీ మీద మళ్ళీ జీఎస్టీ - వడ్డీ కట్టాలి - పైన ప్రభుత్వానికి పన్ను కూడా కట్టాలి. చివరికి పేదవాడు సంపాదించేది ఏమీ లేదు - పెద్దవాళ్ళు మాత్రం పన్నులు ఎలా తప్పించుకోవాలో, రుణాలు ఎలా మాఫీ చేయించుకోవాలో పర్ఫెక్ట్ గా తెలుసుకుని తప్పించుకుంటారు.

4. హాస్పిటల్ దోపిడీ - ప్రతి ఏరియాలో జరుగుతున్నది

ప్రమాదం జరిగిన వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లాలి - కానీ జరిగేది ఏంటి? - ప్రైవేట్ అంబులెన్స్ వస్తుంది - కచ్చితంగా ప్రైవేట్ హాస్పిటల్ కి తీసుకెళ్తుంది. ఇది ప్రతి ఏరియాలో జరుగుతుంది.

వాళ్ళ దగ్గర డబ్బులు ఉన్నా లేకపోయినా - ఫస్ట్ ఎయిడ్ మొదలు పెడతారు - సిటీ స్కాన్ చేయించండి, ఇతర ఖర్చులు పెట్టుకోండి అంటారు - రేపు ఆపరేషన్ ఆరోగ్యశ్రీ లో చేద్దాం అంటారు.

డబ్బులు లేవు అంటే - అలాగే ఉంచుతారు - ఒక గంట, రెండు గంటల తర్వాత - అప్పుడు ప్రభుత్వ ఆసుపత్రికి పంపుతారు. ఫోన్ చేసి ట్రీట్మెంట్ మొదలు పెట్టండి అంటే - మొదలు పెడతారు - కానీ బిల్లు అడ్డగోలుగా వేస్తారు.

ఒక వ్యక్తికి ఎవరూ లేరు - ప్రమాదం జరిగింది - ప్రైవేట్ హాస్పిటల్ నుండి ఫోన్ వచ్చి - ఫలానా వ్యక్తికి యాక్సిడెంట్ అయింది రండి అంటే - వాళ్ళ దగ్గర డబ్బులు ఉండవు - నేను ఒక సామాన్యుడిని - ప్రభుత్వ ఆసుపత్రికి పంపించండి - అని చెప్పినా వినరు - సిటీ స్కాన్ ఖర్చులు పెట్టుకోండి అంటారు. అతనికి చూసుకునే వాళ్ళు ఎవరూ లేరు అని చెప్పినా - రెండు గంటల తర్వాత తలకు దెబ్బ తీవ్రంగా ఉంది కాబట్టి - అప్పుడు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు - అక్కడ రాత్రి చికిత్స జరిగింది. ఇది ఒక్కరి విషయంలో కాదు - ప్రమాదం జరిగిన ప్రతిసారీ ఇలాగే జరుగుతుంది.

జెనరిక్ మందులు - పేదవాడి కోసం తెచ్చారు - కానీ జెనరిక్ మందులు తీసుకొచ్చి ఎంఆర్పీ రేటు, ఫార్మా రేటు తీసుకుంటున్నారు. జెనరిక్ మందుల మీద ఎంఆర్పీ బరాబర్ ఉండాలి కదా - ప్రభుత్వం ఎందుకు పట్టించుకోదు? - పట్టించుకోవాల్సిన డ్రగ్ కంట్రోలర్ అధికారులు పట్టించుకోరు. ఒక ఆర్ ఎం పి నుండి ఎం బి బి ఎస్ వరకు, సామాన్య అంబులెన్స్ డ్రైవర్ వరకు - రిఫరల్ చేస్తే 40% కమిషన్ - లక్ష బిల్లు అయితే 40 వేలు కమిషన్.

ప్రభుత్వ ఆసుపత్రులలో కూడా - ప్లేట్లెట్స్ పడిపోతే - ఒక ప్యాకెట్ కు రూ.15,000 - రెండు ప్యాకెట్లకు రూ.30,000 - ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి - 8 రోజులు పోరాడాలి - అంటే ప్రభుత్వ ఆసుపత్రిలో కూడా ఖర్చు తప్పడం లేదు. ఆరోగ్యశ్రీ 10 లక్షల వరకు అని అంటున్నారు కానీ అన్ని రోగాలకు వర్తించదు - జీఎస్టీ అన్నిటికి వర్తించనట్టే.

5. భూముల దోపిడీ - హైడ్రా

రాష్ట్రంలో ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు, నాలాలు, రైల్వే భూములు - విచ్చలవిడిగా ఆక్రమణకు గురవుతున్నాయి. హైడ్రా పెట్టి కేవలం పేదవాళ్ళ గుడిసెలు కూల్చడం కాదు - చెరువులలో ఉన్న పెద్ద పెద్ద కట్టడాల జోలికి కూడా పోవాలి. దానికి లోన్లు ఇచ్చిన వారు, రిజిస్ట్రేషన్లు చేసిన వారు, అనుమతులు ఇచ్చిన అధికారులు మరియు ప్రభుత్వాల పైన విచారణ చేసి చర్య తీసుకోవాలి. అసెంబ్లీలో సీఎం గారే - అధికారులు ఏం చేస్తున్నారు అని అడుగుతున్నారు - నాయకులు 5 ఏళ్ళు ఉంటారు - అధికారులు జీవితాంతం ఉంటారు - జవాబుదారీతనం అధికారులకు ఉండాలి.

6. జెడ్ ఎల్ డి - భవిష్యత్తు నీటి కష్టం

జెడ్ ఎల్ డి - జీరో లిక్విడ్ డిశ్చార్జ్ - అంటే ఏ కెమికల్ కంపెనీ వాళ్ళు వాడిన నీటిని బహిరంగంగా నాలాలలో కానీ, చెరువులలో కానీ కలపకూడదు. ఒకవేళ కలిపితే భూగర్భ జలాలు, చెరువులు కలుషితం అయి తాగడానికి పనికి రాకుండా పోతాయి.

ప్రస్తుతం ఫ్రీగా వచ్చే నీటిని రూ.20 బాటిల్ గా కార్పొరేట్ సంస్థలు అమ్ముతున్నాయి. జెడ్ ఎల్ డి పాటించకపోతే - రేపు రోజు మనిషి కనీసం 3 లీటర్లు - రూ.50 నుండి రూ.150 పెట్టి కొనాల్సి వస్తుంది.

రోగాలు ఎందుకు వస్తాయి?

- డెంగ్యూ - పారిశుధ్యం లోపించి - మురికి నీరు నిల్వ ఉండి - విపరీతంగా దోమలు పెరగడం వల్ల వస్తుంది.
- క్యాన్సర్ వంటి రోగాలు - కల్తీ నీళ్ళు, కల్తీ ఆహారం, కల్తీ వస్తువులు తినడం వల్ల, రకరకాల అలవాట్ల వల్ల వస్తాయి. ఏ అలవాటు లేని వారికి కూడా ఈ కల్తీ వ్యవస్థ వల్ల రోగాలు వస్తున్నాయి.

గతంలో ఉప్పు మీద పన్ను వేస్తే ఉప్పు సత్యాగ్రహం చేశారు - ఇప్పుడు ఆ ఉప్పును కూడా వదలకుండా పన్ను వేస్తున్నారు. పేదవాడికి న్యాయం జరుగుతుందా? - సక్రమంగా పైసలన్నీ మళ్ళీ తిరిగి పేదవాడికి వచ్చే పరిస్థితి లేదు - ఎందుకంటే ఏ ఊరికి ఆ ఊరు ఓట్లు కొనుక్కునే నాయకులే దోచుకుంటారు - వాళ్లే 5 సంవత్సరాలకు ఒకసారి ఓట్లు కొనుక్కుంటారు - వాళ్లే దోచుకుంటారు - ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో ఉంటారు.

ప్రభుత్వాలు ప్రజల్ని డైవర్ట్ చేయడానికి పనికిరాని విషయాల గురించి చర్చలు పెడుతున్నాయి - మాట్లాడాల్సిన వాస్తవాలు మాట్లాడాలి - ప్రజల దగ్గర నుండి ఎంత పన్ను - ఏ రూపంలో - ఎంత ఖర్చు పెడుతున్నారు - లెక్కలతో సహా చెప్పాలి.

7. ఈ దోపిడీ వ్యవస్థ పోవాలంటే - ఒకే పరిష్కారం

పేదవాడు, పెద్దవాడు అని తేడా లేకుండా - మనిషి పుట్టిన కాడ నుంచి చనిపోయే దాకా - విద్య, వైద్యం, ఉపాధి అన్ని - ప్రభుత్వమే చూసుకోవాలి.

మనిషి చనిపోయిన తర్వాత - వారి ఆస్తి - ప్రభుత్వానికే దక్కాలి. - అలా అయితే ఈ దోచుకోవడాలు ఉండవు - ఎలాంటి ఇబ్బంది ఉండదు.

ఎక్కడైనా వేరే రాష్ట్రంలో, వేరే దేశాలలో దాచిపెట్టిన పైసలు కూడా - రేపు వాళ్ళ పిల్లలకు పనికి రావు - లెక్కలు వస్తాయి కాబట్టి - దాచిపెట్టుకోవడాలు, దోచుకోవడాలు ఉండవు. నిజాయితీ, బాధ్యత పెరుగుతుంది - అందరూ సక్రమంగా పనిచేస్తారు - సక్రమంగా ఉంటారు.

చివరికి మిగిలేది ఏం లేదు - పోయేటప్పుడు తీసుకెళ్లేది కూడా ఏమీ లేదు. భగవంతుడు ఎలాగైతే చివరికి ఉత్త చేతులతో తీసుకెళ్తాడో - ప్రభుత్వం కూడా ఉత్త చేతులతో పంపించాలి - ఆస్తులు స్వాధీనం చేసుకోవాలి - మళ్ళీ వాళ్ల వారసుల బాధ్యత ప్రభుత్వమే తీసుకోవాలి - వారికి ఉద్యోగం, ఉపాధి లేదా వ్యవసాయం - ఏదైనా ప్రభుత్వమే అన్ని రకాల వసతులు కల్పించాలి.

## శ్రీ బొజ్జ గణపయ్య శోభాయాత్ర అంగరంగ వైభవంగా,





సెప్టెంబర్ 24, (సీ కే న్యూస్) చేగుంట :చేగుంట మండలం పోలంపల్లి గ్రామంలో శ్రీ విఘ్నేశ్వర బొజ్జ గణపయ్య శోభాయాత్ర పొలంపల్లిలో శ్రీ హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించారు, శ్రీ బొజ్జ గణపయ్య నిర్వహించిన బొజ్జగణపయ్య 10,రోజుల పూజలతో అందుకున్న మహాలాడు పొలంపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కర్రే స్వామి ముదిరాజ్ వేలం పాటలో 15000/- రూ లడ్డు కైవసం చేసుకోడం జరిగింది,

మరియ శ్రీ మారుతి యూత్ ఆధ్వర్యంలో లడ్డు లక్కిడ్రలో 60 మంది సబ్యులు పాల్గొనడం జరిగింది, లక్కిడ్ర విజేతగా 2వ వర్డ్ సబ్యులు యట మౌనిక కృష్ణ ముదిరాజ్ , ప్రదమ పుత్రుడు దీక్షిత్ లడ్డు కైవసం చేసుకొవడం జరిగింది, ఈ కార్యక్రమంలో హనుమాన్ యూత్ సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు,

## చింతకాని ఎస్సైని అభినందించిన రామకృష్ణాపురం గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు. తిరుపతి గోవింద రావు .

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని:పోలీసులు మండల వ్యాప్తంగా డీ జే లను నిషేధించి ప్రశాంత వాతావరణంలో గణేష్ శోభాయాత్రను నిర్వహిస్తున్న నేపథ్యంలోచింతకాని ఎస్ఐ జి.నరేష్ కి. గ్రామ శాఖ అధ్యక్షులు చిన్న పుల్లయ్య గ్రామ సర్పంచ్ గాద నాగలక్ష్మి ఉప సర్పంచ్. రామారావు మధిర నియోజకవర్గం మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తిరుపతి యాదయ్య ×చీఖజ అధ్యక్షులు. పిల్లి శ్రీనివాస్ గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముక్తవరపు కిరణ్ కుమార్ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ పెద్దలు మహిళలు అన్ని మండపాలు కమిటీ సభ్యులు . డీజే లను నిషేధించి శబ్ద కాలుష్యాన్ని నివారించినందుకు ఎస్సై కు . వారి సిబ్బందికి.అభినందనలు తెలిపారు



## తాళ్లగూడ సర్పంచ్ ని పరామర్శించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

అవస్థతకు గురై కోలూ కుంటున్నా తాళ్ల గూడ సర్పంచ్ గోవింద్ గౌడ్



షాద్నగర్ నియోజకవర్గం నందిగామ సి కె న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 24: రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం నందిగామ మండలంలోని తాళ్ళగూడ గ్రామ సర్పంచ్ గోవింద్ గౌడ్ ఇటీవల అస్వస్థతకు గురై కోలుకున్న విషయం తెలుసుకున్న షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ గారు ఆయన నివాసానికి,వెళ్లిపరామర్శించారుఈ సందర్భంగా గోవింద్ గౌడ్ ఆరోగ్య పరిస్థితిని ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కుమార స్వామి గౌడ్, శేఖర్ రెడ్డి, మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, నేతలు చంద్రపాల్ రెడ్డి, జంగా నర్సింహులు నందిగామ సర్పంచ్ , కొమ్ము కృష్ణ, సాలయ్య, రవి కుమార్, చాకలి నర్సింహులు, భాస్కర్, గూడూరు సర్పంచ్ దయానంద్ గుప్త, వెంకట్ రెడ్డి, మల్లాపూర్ సాయిలు, వెంకమ్మగూడ వేణు, వెంకట చారి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ పైప్‌లైన్ వివాదంపై పెంజర్ల సర్పంచ్ జగన్ సంచలన ఆరోపణలు

- ఉప సర్పంచ్ శంతన్ రెడ్డి డబ్బులు డిమాండ్ చేశారంటూ "ఆడియో విడుదల"..
- శాంతన్ రెడ్డి వార్డుకు 20వేల చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు కాంట్రాక్టర్ సంభాషణ
- ఉన్నతాధికారుల అనుమతులతోనే పైప్ లైన్ పనులు
- పెంజర్ల గ్రామ ఉప సర్పంచ్ శంతన్ నాపై అసత్య ప్రచారాలు చేస్తున్నారు..
- అభివృద్ధి పనులను అడ్డుకోవడం సరికాదు
- దళితుడినన్నే చిన్నచూపుతోనే ఆరోపణలు చేస్తున్నారని ఆవేదన

షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 24 :కొత్తూర్ మండల పరిధిలోని పెంజర్ల గ్రామంలో గ్యాస్ పైప్‌లైన్ ఏర్పాటుపై నెలకొన్న వివాదం తీవ్రస్థాయికి చేరింది. తనపై ఉప సర్పంచ్ శంతన్ రెడ్డి, మరికొందరు చేస్తున్న ఆరోపణలను సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం, ఉన్నతాధికారుల అనుమతులతో జరుగుతున్న అభివృద్ధి పనులను కొందరు వ్యక్తిగత ప్రయోజనాల కోసం అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ఈ వివాదానికి సంబంధించి సర్పంచ్ జగన్ కాంట్రాక్టర్‌తో మాట్లాడిన ఆడియోను మీడియాకు విడుదల చేయడంతో గ్రామంలో ఈ అంశం చర్చనీయాంశంగా మారింది. ఆ ఆడియో సంభాషణలో కాంట్రాక్టర్ నవీన్ గౌడ్ చెప్పిన వివరాల ప్రకారం, గ్యాస్ పైప్‌లైన్ పనులకు ప్రభుత్వం, సంబంధిత ఉన్నతాధికారుల నుంచి అవసరమైన అనుమతులు ఉన్నాయని సర్పంచ్ జగన్ కు ఫోన్ ద్వారా తెలిపారు. పనులు ప్రారంభించిన కొద్దిసేపటికే కొందరు వచ్చి పనులను అడ్డుకున్నారని, పని కొనసాగిస్తే రాళ్లతో కొడతామని బెదిరించినట్లు కాంట్రాక్టర్ చెప్పినట్లు సర్పంచ్ జగన్ వెల్లడించారు. అదే ఆడియోలో ఉప సర్పంచ్ శంతన్ రెడ్డి వార్డుకు సుమారు రూ.20 వేల చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు కాంట్రాక్టర్ చెప్పిన విషయాన్ని సర్పంచ్ జగన్ ప్రస్తావించారు. డబ్బులు ఇస్తేనే పనులు సజావుగా సాగుతాయన్నట్టుగా ఒత్తిడి తెచ్చారని ఆయన ఆరోపించారు.గ్రామంలో గ్యాస్ పైప్‌లైన్ ఏ మార్గంలో ఏర్పాటు చేయాలన్న అంశంపైనా వివాదం తలెత్తినట్లు జగన్ తెలిపారు. డబ్బులు ఇస్తే గ్రామం మధ్య నుంచి పైప్‌లైన్ వెళ్లేందుకు అనుమతిస్తామని, లేకపోతే గ్రామం బయట నుంచి తీసుకెళ్లాలని కొందరు చెప్పినట్లు ఆయన ఆరోపించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ మాట్లాడుతూ, "గ్రామ సర్పంచ్‌గా చట్టబద్ధమైన అభివృద్ధి పనులకు సహకరించడం నా బాధ్యత. ప్రభుత్వ అనుమతులతో జరుగుతున్న పనులను అడ్డుకోవడం సరికాదన్నారు. నాపై నిరాధారమైన ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం ఉప సర్పంచ్ రెడ్డి చేస్తున్నారనీ వ్యక్తిగత ప్రయోజనాల కోసం అభివృద్ధి పనులకు అడ్డంకులు సృష్టించకూడదనీ స్పష్టం చేశారు. బెదిరింపులకు భయపడకుండా నిబంధనల ప్రకారం పనులు జరిగేలా చూస్తాం" అని స్పష్టం చేశారు. "ప్రజాస్వామ్యంలో దళితుడు సర్పంచ్‌గా ఉండకూడదా?" అని జగన్ ప్రశ్నించారు. తాను దళితుడినన్నే కారణంతోనే తనపై చిన్నచూపు చూస్తూ లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. గ్యాస్ పైప్‌లైన్ వ్యవహారంలో తనపై వస్తున్న ఆరోపణలకు వాస్తవాలను ప్రజల ముందుంచేందుకే ఆడియోను విడుదల చేసినట్లు తెలిపారు.
ప్రభుత్వ అభివృద్ధి పనులకు ఆటంకం కలిగించడం, బెదిరింపులకు పాల్పడటం వంటి ఆరోపణలపై అధికారులు సమగ్రంగా విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి



తీసుకురావాలని సర్పంచ్ జగన్ కోరారు. గ్యాస్ పైప్‌లైన్ వివాదానికి సంబంధించి విడుదలైన ఆడియో ఇప్పుడు పెంజర్లలో తీవ్ర చర్చకు దారితీస్తోంది

# వినాయక మండపాల్లో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

- పిట్టలగూడ,ధర్మియ తండా,చాకలిదాని గుట్ట తండా, మల్లాపూర్ తండాలో ప్రతిష్టించిన వినాయక మండపాలను సందర్శించిన ఎమ్మెల్యే



షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 24: రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ గురువారం నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.
నందిగామ గ్రామ పంచాయతీ పరిధిలోని పిట్టలగూడ గ్రామంలో యువ సేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయక మండపాన్ని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారు సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చాకలిదానిగుట్ట తండా,ధర్మియ తండా, కొత్తూరు మండలంలోని కొత్తూరు తండాలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.,ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారు మాట్లాడుతూ, వినాయక చవితి పర్వదినాన్ని ప్రజలంతా భక్తిశ్రద్ధలతో, సోదరభావంతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. వినాయకుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. యువత ఉత్సాహంగా ముందుకు వచ్చి ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు.
ఈ కార్యక్రమాల్లో మండల అధ్యక్షులు కుమార స్వామి గౌడ్, శేఖర్ రెడ్డి,రాయికల్ శ్రీనివాస్,మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, నేతలు చంద్రపాల్ రెడ్డి, జంగా నర్సింహులు, కొమ్ము కృష్ణ,తుపాకుల శేఖర్,సాలయ్య, గబ్రు నాయక్, రవి కుమార్, రాజు నాయక్, చాకలి నర్సింహులు, భాస్కర్, దయానంద్ గుప్త, అగీర్ రవి గుప్తా, జ్ఞానేశ్వర్, విఘ్నేష్ రెడ్డి,వెంకట్ రెడ్డి, సుఖ్య నాయక్, శ్రీనివాస్, సాయిలు,వెంకట చారి,నరేష్,శ్రీను నాయక్, రూప్ సింగ్,తదితరులు పాల్గొన్నారు.

# ఫోటోగ్రాఫర్ రానాను పరామర్శించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

- ఎమ్మెల్యే వెంట మాజీ ఎంపీపీ, సీనియర్ నేత శివశంకర్ గౌడ్
- నందిగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుమార్ గౌడ్ తదితరుల పరామర్శ



షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 24 :రంగారెడ్డి జిల్లా:షాద్‌నగర్ నియోజకవర్గ కొత్తూరు మండలంలోని ఫోటోగ్రాఫర్ రానాను ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ గురువారం తన కార్యాలయ ఫోటోగ్రాఫర్ రానాను పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చేయి విరగడంతో రానా ప్రస్తుతం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శంకర్ వ్యక్తిగతంగా రానా ఇంటికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి విధుల్లోకి రావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రానాకు ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యే వెంట మాజీ ఎంపీపీ, సీనియర్ నేత శివశంకర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు కుమార్ గౌడ్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు జంగా నరసింహ యాదవ్, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు కొమ్ము కృష్ణ తదితర కాంగ్రెస్ నాయకులు ఉన్నారు

# సీఈసీగా జ్ఞానేశ్ కుమార్ కు కొనసాగే హక్కు లేదు



జూకంటి రాజాగౌడ్.కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మెదక్ జిల్లా

సెప్టెంబర్ 24 (సీ కే న్యూస్) చేగుంట :ఎన్నికల సంఘం (ఈసీఐ) చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియపై ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రిక వెలువరించిన సంచలన కథనాలు ఈసీఐ విశ్వసనీయతపైనే తీవ్ర ప్రశ్నలు లేవనెత్తు తున్నాయి.సర్ ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కాంగ్రెస్, మరియు ఇతర ప్రతిపక్ష పార్టీలు, పౌర సమాజ సంస్థలు వ్యక్తం చేస్తూ వచ్చిన సందేహాలు, ఆందోళనలకు తాజా కథనాలు మరింత బలం చేకూర్చాయని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జూకంటి రాజాగౌడ్ తెలిపారు ఎన్నికల సంఘంలోని ముగ్గురు కమిషనర్లలో ఇద్దరు ఎన్నికల కమిషనర్లు ఓటర్ల జాబితా సవరణ, సర్ అమలుకు సంబంధించిన పలు నిర్ణయాలపై అభ్యంతరాలు వ్యక్తం చేశారని నివేదికలు స్పష్టం చేశాయని పేర్కొన్నారు.చట్టం ప్రకారం ముగ్గురు ఎన్నికల కమిషనర్లు సమాన హోదా కలిగినవారని, విభేదాలను ఏకాభిప్రాయం లేదా మెజార్టీ ద్వారా పరిష్కరించుకోవాలని జూకంటి రాజా గౌడ్ అన్నారు . అయితే ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) ఈ నిబంధనను పాటించకుండా, తోటి కమిషనర్ల అభ్యంతరాలను పట్టించుకోకుండా తన అభిప్రాయాలనే ఏకపక్షంగా అమలు చేశారని పేర్కొన్నారు . ఓటర్ల జాబితాలో పేర్లు చేర్చడం, తొలగించడం, సర్ అమలు తీరుకు సంబంధించిన మౌలిక అంశాలపైనే ఈ విభేదాలు ఉన్నాయని జూకంటి రాజా గౌడ్ తెలిపారు మొత్తం ప్రక్రియ పారదర్శకంగా, వికేంద్రీకృతంగా ఉందని సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ఇన్నాళ్లూ చేసిన వాదన అబద్ధమని ఇప్పుడు స్పష్టమవుతోందని జూకంటి రాజా గౌడ్ అన్నారు . గత కొన్ని నెలలుగా వ్యవస్థ మొత్తం కేంద్రీ కృతమైపోయి, వాస్తవంగా నిర్ణయాలు ఎవరు తీసుకుంటున్నారో కూడా అస్పష్టంగా మారిపోయిందని తెలిపారు . సాంకే తికతపై అతిగా ఆధారపడటాన్ని, నోటీసుల జారీలో 'యాంత్రిక' వైఖరిని సుప్రీంకోర్టు కూడా ఇప్పటికే ఎత్తిచూపిందని . ఇద్దరు ఎన్నికల కమిషనర్లు లేవనెత్తిన అంశాలు కేవలం సర్ ప్రక్రియకే పరిమితం కాదని, ఎన్నికల సంఘం సంస్థాగత సమగ్రత, ప్రజాస్వామ్య పనితీరు, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, అతి కేంద్రీకరణ, సార్వత్రిక వయోజన ఓటు హక్కు పరిరక్షణ వంటి కీలక అంశాలతో ముడిపడి ఉన్నాయని రాజాగౌడ్ తెలిపారు నిష్పక్షపాత సంస్థగా ఎన్నికల సంఘం విశ్వసనీయతే ప్రమాదంలో పడిందని, రాజీపడిన ఎన్నికల సంఘంపై ప్రజలు నమ్మకం కోల్పోయారని, దీనికి సీఈసీ జ్ఞానేశ్ కుమారే బాధ్యత వహించాలని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జూకంటి రాజా గౌడ్ అన్నారు . ఆయన ఇకపై పదవిలో కొనసాగడానికి వీల్లేదని స్పష్టం చేశారు సర్ ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని అలాగే, ఎన్నికల సంఘం సమగ్రతను ప్రజాస్వామ్య పనితీరును పునరుద్ధరించాలని, ఎన్నికల కమిషనర్ల నియామకంలో పారదర్శకత తీసుకురావాలని, ప్రస్తుత చట్టాన్ని రద్దు చేసి, ప్రధానమంత్రి, ప్రతిపక్ష నేత, భారత ప్రధాన న్యాయమూర్తితో కూడిన ఎంపిక కమిటీ ఏర్పాటుకు సంబంధించిన సుప్రీంకోర్టు మార్గదర్శకాలను ఆమోదిస్తూ కొత్త చట్టం తీసుకురావాలని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జూకంటి రాజా గౌడ్ కోరారు.

# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ, సర్పంచ్ కొండి రాజ్యలక్ష్మి స్వామి,





సెప్టెంబర్ 24, (సీ కే న్యూస్) చేగుంట :పేద నిరుపేద ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డులను అందజేత, గ్రామ సర్పంచ్ కొండి రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో గురువారం గ్రామ ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సత్య గౌడ్, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, జీపీఓ నరేందర్రెడ్డి, వార్డు సభ్యులు యాట మౌనిక బాలకృష్ణ, మంజుల గిరి, చింతకాయల ప్రవీణ్, డీలర్ మల్లేశం గ్రామ పెద్దలు కొండి స్వామి పి, రాజు, ప్రజలు పి వెంకటేష్, అంజయ్య, షేకులు, నాగయ్య, సుధాకర్, మహిళలు, పాల్గొన్నారు.

# చెట్టు పడిన వెంటనే స్పందించిన విద్యుత్ అధికారులు

తక్షణమే మరమ్మతులు చేపట్టి విద్యుత్ సరఫరా పునరుద్ధరణ



సీకే న్యూస్ ఖమ్మం ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు సెప్టెంబర్ 25 2026: మండల పరిధిలోని గార్లఒడ్డు గ్రామంలో విద్యుత్ లైన్‌పై చెట్టు పడిన ఘటనపై విద్యుత్ అధికారులు వెంటనే స్పందించారు. సమాచారం అందిన వెంటనే ఏఈ ఉమాకాంత్ ఆదేశాలతో లైన్‌మెన్ శ్రీను, సురేష్ సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు.
విద్యుత్ లైన్‌కు అంతరాయం ఏర్పడిన విషయాన్ని గుర్తించిన సిబ్బంది, ప్రమాదానికి అవకాశం లేకుండా అవసరమైన చర్యలు చేపట్టారు. అనంతరం తక్షణమే మరమ్మతు పనులు ప్రారంభించి, దెబ్బతిన్న విద్యుత్ లైన్‌ను సరిచేశారు. దీంతో విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు.
చెట్టు పడిన విషయం తెలిసిన వెంటనే స్పందించి సిబ్బందిని సంఘటనా స్థలానికి పంపడంతో పాటు, మరమ్మతులు వేగంగా పూర్తిచేయడంపై గ్రామస్థులు విద్యుత్ అధికారులను అభినందించారు. విద్యుత్ అంతరాయం ఏర్పడిన సమయంలో సకాలంలో స్పందించి సేవలు అందించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# 116 ల కేజీల లడ్డు ను కైవసం చేసుకున్న ప్రొద్దుటూరు వాసి గుర్రం రమేష్



సి. కె న్యూస్, చింతకాని ప్రతినిధి :శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఖమ్మం లారీ ఓనర్స్ అసోసియేషన్ వారు తెలంగాణ రాష్ట్రంలో నెలకొల్పిన అతిపెద్ద గణేష్ విగ్రహాలలో రెండవ అతిపెద్ద గణేష్ విగ్రహాన్ని వీరి ఆధ్వర్యంలో ఖమ్మంలో ఏర్పాటు చేశారు
ఆ గణనాథుని విగ్రహం వద్ద ఉంచిన 116 కేజీల లడ్డును అశేష జనవాహిని మధ్య అత్యంత పోటీ ఉత్కంఠ భరితంగా జరిగిన లడ్డు పాటలో పాల్గొని గెలుపొంది ఆ స్వామివారి 116 కేజీల లడ్డూను కైవసం చేసుకున్న మన ప్రొద్దుటూరు గ్రామ ముద్దుబిడ్డ యువకిశోరం యంగ్ డైనమిక్ లీడర్
గుర్రం రమేష్ కు అభినందనలు తెలియజేశారు.. ఈ కార్యక్రమం లో తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టులకు అండగా నిలబడే దమ్మున్న యూనియన్ టి జె ఎఫ్ దే

- వచ్చే నెల మొదటి వారంలో ఖమ్మం డివిజన్ మహాసభలు
- టీజెఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి




సి కే న్యూస్ ఖమ్మం.ఖమ్మం సెప్టెంబర్ 24: జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చినా టీజెఎఫ్ అండగా ఉంటుందని, జర్నలిస్టుల కోసం నిలబడి కలబడే దమ్మున్న జర్నలిస్ట్ యూనియన్ టీజెఎఫ్ దే అని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (టీజెఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు అధ్యక్షతన జరిగిన టి యు డబ్ల్యు జె (టి జె ఎఫ్) నగర కమిటీ, ఎలక్ట్రానిక్ మీడియా, ప్రెస్ క్లబ్ కమిటీల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో చిర్రా రవి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేసిన చరిత్ర తమ యూనియన్ దేనని , కష్టాల్లో ఉన్న వారికి ఆర్థిక సహాయం చేయడంతో పాటు కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో జర్నలిస్టులకు అండగా నిలిచిందని గుర్తు చేశారు. అక్రిడేషన్లు, ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డుల కోసం రాజీ లేని పోరాటాలు చేసిన ఘనత తమదే అన్నారు. వచ్చే నెల మొదటి వారంలో టి జె ఎఫ్ ఖమ్మం డివిజన్ మహాసభలు ఖమ్మంలో నిర్వహిస్తున్నామని, ఈ సభలను విజయవంతం చేసేందుకు జర్నలిస్టు మిత్రులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఫెడరేషన్ యూనియన్ నుంచి వి5 బ్యూరో ఇన్చార్జ్ కెవి, విజన్ ఆంధ్ర బ్యూరో ఇన్చార్జ్ రామకృష్ణ,అశోక్, నాగేశ్వరరావు తదితరులు టీజేఎఫ్ యూనియన్ లో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మందులు ఉపేందర్, నగర ప్రధాన కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు, అక్రిడేషన్ కమిటీ సభ్యులు నాగరాజు, నగర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు య లమందల జగదీష్, కరీష అశోక్,ఫోటోగ్రాఫర్ రవి, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు,కోశాధికారి బిక్కి గోపి, ఉపాధ్యక్షులు పి. పానకాలరావు, ముత్యాల కోటేశ్వరరావు, పులి శ్రీను,రేపాక యాదగిరి, హుస్సేన్, సహాయ కార్యదర్శులు బోనగిరి యాదగిరి ఉల్లోజు రమేష్, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, రవీందర్, మీడియా ఇన్చార్జ్ తిరుపతిరావు, మహిళ ప్రతినిధులు వంగూరి ఈశ్వరి, రోజా, మాధవి, కిరణ్మయి, శ్రీదేవి, నాగలక్ష్మి, సీనియర్ నాయకులు ఉత్కంతం శ్రీను, సాయి కళ్యాణ్, ఎన్ టి వి సాయి, గౌరీ శంకర్, గోవింద్, నాగ శేఖర్, పెంటి వెంకటేశ్వర్లు, రవి,లింగయ్య, నరసింహ రావు, భద్రం, రాంబాబు, లక్ష్మణ్, వెంకన్న, నాగరాజు, కూరపాటి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# పెంజర్లలో గ్యాస్ పైప్‌లైన్ కు ప్రత్యామ్నాయ మార్గం చూపాలని డిమాండ్

- గ్రామస్తుల అభ్యంతరం గ్రామం మధ్య నుంచి పైప్‌లైన్ వెయ్యొద్దు
- పెంజర్ల ఉప సర్పంచ్ శంతన్ రెడ్డి మరియు జైపాల్



షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 24:
రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండల పరిధిలోని పెంజర్లలో గ్యాస్ పైప్‌లైన్ కు ప్రత్యామ్నాయ మార్గం చూపాలని ఉప సర్పంచ్ శంతన్ రెడ్డి అన్నారు. కొత్తూరు మండలంలోని పెంజర్ల గ్రామంలో గ్రామం మధ్య నుంచి గ్యాస్ పైప్‌లైన్‌ను ఏర్పాటు చేయడంపై పెంజర్ల వార్డ్ సభ్యులు,గ్రామస్తులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారని ఉప సర్పంచ్ శంతన్ రెడ్డి అదేవిధంగా జయపాల్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన,మాట్లాడుతూ..గ్రామానికి వెలుపలగా, హైటెన్షన్ విద్యుత్ వైర్ల కిందుగా పైప్‌లైన్‌ను తీసుకెళ్లాలని గ్రామస్తులు కోరుతున్నారని ఆయన అన్నారు.వార్డ్ సభ్యులు,గ్రామస్తుల అభ్యంతరాలను పట్టించుకోకుండా గ్రామం మధ్య నుంచే గ్యాస్ పైప్‌లైన్ వేయించేందుకు సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ పట్టుదలగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు."గ్రామ సర్పంచ్‌గా తాను చెప్పిందే నడుస్తుందని,ఎవరు వ్యతిరేకించినా గ్రామం మధ్య నుంచే పైప్‌లైన్ వేయిస్తానని" సర్పంచ్ చెప్పినట్లు ఆయన పేర్కొన్నారు.గ్యాస్ పైప్‌లైన్ వల్ల భద్రతపరమైన సమస్యలు తలెత్తే అవకాశం ఉందని, భవిష్యత్‌లో ఇబ్బందులు ఏర్పడకుండా ముందుగానే ప్రత్యామ్నాయ మార్గాన్ని పరిశీలించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.ఈ అంశంపై గ్రామవాసులు ఉప సర్పంచ్ శంతన్ రెడ్డితో పాటు పలువురు గ్రామస్తులు తీవ్రంగా వ్యతిరేకత వ్యక్తం చేశారు. తమ అభ్యంతరాలను తెలియజేసిన గ్రామస్తులను పోలీసు కేసులు పెడతామని బెదిరిస్తున్నారని వారు ఆరోపించారు.గ్రామస్తుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని,సంబంధిత అధికారులు స్థల పరిశీలన చేసి,ప్రజలకు ఇబ్బంది కలగని ప్రత్యామ్నాయ మార్గాన్ని నిర్ణయించాలని పెంజర్ల ఉప సర్పంచ్ శంతన్ రెడ్డి కోరారు.




## జ్ఞాపకం పోయింది..
# దేశభక్తి వచ్చింది!

బాలీవుడ్ హీరో ఆయుష్మాన్ ఖురానా, సారా అలీ ఖాన్ జంటగా నటిస్తున్న యాక్షన్-కామెడీ స్పై థ్రిల్లర్ 'ఉడ్తా తీర్' ట్రైలర్ తాజాగా విడుదలైంది. ఆకాష్ ఎ కౌశిక్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం ట్రైలర్ తోనే సోషల్ మీడియాలో ఆసక్తిని పెంచుతోంది. ముఖ్యంగా ఆయుష్మాన్ పోషిస్తున్న డిఫరెంట్ క్యారెక్టర్ సినిమాపై క్యూరియాసిటీని పెంచుతోంది. ఈ సినిమాలో ఆయుష్మాన్ 'బిలాల్' అనే పాకిస్థానీ ఇంటెలిజెన్స్ ఏజెంట్‌గా కనిపించనున్నాడు. ఓ రహస్య మిషన్‌లో భాగంగా భారత్‌లోకి అడుగుపెట్టిన అతడికి అనుకోకుండా ప్రమాదం జరుగుతుంది. ఆ ఘటనతో అతడు తన జ్ఞాపకశక్తిని కోల్పోతాడు.తాను పాకిస్థాన్‌కు చెందిన గూఢచారి అన్న విషయమే మర్చిపోతాడు. అక్కడితో కథలో అసలు ట్విస్ట్ మొదలవుతుంది. భారతదేశంలో ఉన్న సమయంలో అతడిలో దేశభక్తి పెరిగిపోవడంతోపాటు, తానే ఇండియా కౌంటర్ టెర్రరిజం స్క్వాడ్ అధికారి అని బలంగా నమ్మడం మొదలుపెడతాడు. పాకిస్థాన్ పంపిన ఏజెంట్.. జ్ఞాపకశక్తి పోయిన తర్వాత భారత్‌కు అనుకూలంగా మారిపోవడం, తన అసలు మిషన్‌ను మర్చిపోయి దేశభక్తుడిగా మారడం హాస్యంతో పాటు థ్రిల్‌ను పంచేలా కనిపిస్తోంది. మరోవైపు సారా అలీ ఖాన్ పవర్‌ఫుల్ సీటీఎస్ ఆఫీసర్ పాత్రలో ఆకట్టుకోనుంది. బిలాల్ చుట్టూ జరిగే పరిణామాలు, అతడి అసలు గుర్తింపు ఎప్పుడు బయటపడుతుంది? చివరకు అతడు ఏ వైపు నిలుస్తాడు? అన్నదే కథలో ఆసక్తికరమైన అంశంగా కనిపిస్తోంది. ఆకాష్ ఎ కౌశిక్ దర్శకుడిగా పరిచయమవుతున్న స్పై థ్రిల్, యాక్షన్, కామెడీ ఎంటర్‌టైనర్ అక్టోబర్ 9న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది.

పోస్టర్!








## రెండు పాత్రలు.. ఒకే హీరో!

టాలీవుడ్ చార్మింగ్ స్టార్ శర్వానంద్, మాస్ ఎంటర్‌టైనర్ల స్పెషలిస్ట్ శ్రీనువైట్ల కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న మోస్ట్ అవేటెడ్ మూవీ 'జార్జ్ క్రిష్'. ప్రముఖ నిర్మాణ సంస్థ ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రామబ్రహ్మం సుంకర నిర్మిస్తున్న సినిమాపై ఇప్పటికే మంచి అంచనాలు నెలకొన్నాయి. తాజాగా దర్శకుడు శ్రీనువైట్ల పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ 'ఫస్ట్ బూస్టర్' పేరుతో విడుదల చేసిన ఫస్ట్ గ్లింప్స్ సినిమాపై ఆసక్తిని మరింత పెంచింది.గ్లింప్స్‌ను బట్టి చూస్తే శర్వానంద్ రెండు పూర్తి భిన్నమైన పాత్రల్లో కనిపించబోతున్నట్టు తెలుస్తోంది. 'జార్జ్', 'క్రిష్' అనే రెండు పాత్రల్లో ఆయన కనిపించనుండటం ఈ సినిమాకు ప్రధానఆకర్షణగా మారింది. ఈ రెండు పాత్రల మధ్య ఎలాంటి సంబంధం ఉంది? అవి కథను ఎలా ముందుకు నడిపిస్తాయి? అన్నది ప్రస్తుతానికి సస్పెన్స్. శర్వానంద్‌ను ఇంతకుముందెన్నడూ చూడని విధంగా ప్రజెంట్ చేస్తున్నట్లు గ్లింప్స్ చూస్తే అర్థమవుతోంది. ఇక శ్రీనువైట్ల తనదైన శైలిలో కామెడీ,యాక్షన్,ఫ్యామిలీ ఎమోషన్స్‌ను మేళవిస్తూ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించేలా ఫుల్ లెంగ్త్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా సినిమాను రూపొందిస్తున్నారని మేకర్స్‌చెబుతున్నారు. శర్వానంద్‌కు జోడీగా ఫెమినా మిస్ ఇండియా మానస వారణాసి నటిస్తున్నారు. ఆమె పాత్రకు కూడా కథలో ప్రాధాన్యత ఉన్నట్లు సమాచారం. వచ్చే ఏడాది సంక్రాంతి బరిలో దిగేందుకు 'జార్జ్ క్రిష్' సిద్ధమవుతోంది. జనవరి 14న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు.

## రణ్‌బీర్.. ఇది మాస్ అవతార్!

బాలీవుడ్ స్టార్ డైరెక్టర్ సంజయ్ లీలా భన్సాలీ తెరకెక్కిస్తున్న మోస్ట్ అవేటెడ్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'లవ్ అండ్ వార్'పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రేమ, యుద్ధం నేపథ్యంలో తెరకెక్కుతున్న భారీ చిత్రంలో రణ్‌బీర్ కపూర్ సరికొత్త అవతార్‌లో కనిపించనుండటం సినిమాకు ప్రధాన ఆకర్షణగా మారింది. ఇప్పటివరకు కనిపించని మాస్ లుక్‌లో రణ్‌బీర్‌ను ప్రజెంట్ చేస్తూ తాజాగా విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. 'లవ్ అండ్ వార్' టైటిల్‌కు కథకు తనదైన గ్రాండ్ టేకింగ్‌ను జోడిస్తున్నట్టు తెలుస్తోంది. భారీ సెట్స్, విజువల్ గ్రాండియర్, యుద్ధ సన్నివేశాలు, బలమైన ఎమోషన్స్‌తో సినిమా ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందించేలా రూపొందుతున్నట్టు చిత్ర వర్గాలు చెబుతున్నాయి. ఈ చిత్రంలో రణ్‌బీర్ కపూర్‌తోపాటు అలియా భట్, విక్కీ కౌశల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. 'సంజయ్ లీలా భన్సాలీ' దర్శకత్వంలో ఈ ముగ్గురు టాలెంటెడ్ స్టార్స్ తొలిసారి కలిసి స్క్రీన్‌ను పంచుకోనుండటం సినిమాపై




తగ్గట్టుగానే ప్రేమకథతో పాటు యుద్ధ నేపథ్యాన్ని మేళవిస్తూ భన్సాలీ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ప్రేమ, సంఘర్షణ, భావోద్వేగాలతో కూడిన ఆసక్తిని మరింత పెంచుతోంది. ముఖ్యంగా రణ్‌బీర్-అలియా జోడీతో పాటు విక్కీ కౌశల్ పాత్ర ఎలా ఉండబోతోందన్నది కూడా చర్చనీయాంశంగా మారింది. ఈ భారీ పాన్ ఇండియా చిత్రాన్ని 2027 జనవరి 21న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు.



## దసరాకు..
# 'ఆర్సీ17' పూజ

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న మోస్ట్ అవేటెడ్ ప్రాజెక్ట్ 'ఆర్సీ17'పై టాలీవుడ్‌లో భారీ అంచనాలున్నాయి. 'రంగస్థలం'వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత ఈ ఇద్దరూ మరోసారి కలిసి పనిచేస్తుండటంతో సినిమాపై అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. తాజా సమాచారం ప్రకారం.. దసరా పండగ సందర్భంగా అక్టోబర్ 20న సినిమాకు సంబంధించిన పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నట్టు తెలుస్తోంది. పూజా కార్యక్రమాల అనంతరం నవంబర్ నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించేందుకు సుకుమార్ ప్లాన్ చేస్తున్నట్టు సమాచారం. ఈ సినిమాను అత్యంత పకడ్బందీగా తెరకెక్కించేందుకు దర్శకుడు ముందుగానే ప్రీ-ప్రొడక్షన్ పనులను పూర్తి చేస్తున్నారని తెలుస్తోంది. ఇక ఈ సినిమా కోసం రామ్‌చరణ్ తన లుక్‌ను మరోసారి మార్చుకుంటున్నారు. 'పెద్ది' కోసం ప్రత్యేకమైన మేకోవర్‌లో కనిపించిన చరణ్.. సుకుమార్ ప్రాజెక్ట్ కోసం మరింత స్లిమ్‌గా మారుతున్నట్టు సమాచారం. ఇటీవల బేగంపేట ఎయిర్‌పోర్ట్‌లో ఆయన కనిపించిన లుక్ సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఈ మేకోవర్‌పై అభిమానుల్లో చర్చ మొదలైంది. సుకుమార్ సినిమాలకు షూటింగ్‌తో పాటు పోస్ట్‌ప్రొడక్షన్ పనులు కూడా కీలకం. అందుకే ఈ ప్రాజెక్ట్‌ను తొందరపడకుండా పూర్తి చేయాలని మేకర్స్ భావిస్తున్నట్టు తెలుస్తోంది. త్వరలోనే సినిమాకు సంబంధించిన నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను అధికారికంగా ప్రకటించనున్నారని సమాచారం. 'రంగస్థలం' తర్వాత చరణ్-సుకుమార్ కాంబినేషన్ మరోసారి ఎలాంటి మ్యాజిక్ చేస్తుందో చూడాలి.

## ట్రంప్‌కు బాలయ్య స్టైల్‌లో ఇరాన్ కౌంటర్!





అమెరికా-ఇరాన్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతలు సోషల్ మీడియాలో ఊహించని మలుపు తీసుకున్నాయి. ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై తీవ్ర హెచ్చరికలు చేసిన నేపథ్యంలో.. ఇరాన్ రాయబార కార్యాలయం టాలీవుడ్ హీరో నందమూరి బాలకృష్ణ నటించిన 'భగవంత్ కేసరి' సినిమాలోని యాక్షన్ సన్నివేశాన్ని సోషల్ మీడియాలో పోస్టు చేసింది. సెప్టెంబర్ 22న యూఎన్ జనరల్ అసెంబ్లీలో ప్రసంగించిన ట్రంప్.. ఇరాన్‌తో ఒప్పందం కుదరకపోతే ఆ దేశాన్ని నాశనం చేసే పరిస్థితి రావచ్చని వ్యాఖ్యానించారు. ఇరాన్ అణ్వాయుధాలను పొందకుండా అడ్డుకోవడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. దీనికి మరుసటి రోజు జింబాబ్వేలోని ఇరాన్ రాయబార కార్యాలయం 'భగవంత్ కేసరి'లో బాలకృష్ణ పలువురు సాయుధులను ఎదుర్కొనే సుమారు 58 సెకన్ల యాక్షన్ క్లిప్‌ను ఎక్స్‌లో షేర్ చేసింది. "ఇరాన్ నిస్సహాయమైన దేశం కాదని ట్రంప్‌కు తెలుసు" అనే భావన వచ్చేలా వ్యాఖ్యను జోడించింది. దీంతో ఈ పోస్టు వైరల్‌గా మారింది.

## రాకా'పై బన్నీ కాన్ఫిడెన్స్

అల్లు అర్జున్, దర్శకుడు అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ విజువల్ డ్రామా 'రాకా'పై అంచనాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. గ్రాండ్ స్కేల్, హైఎండ్ విజువల్స్‌తో రూపొందుతున్న సినిమా ఇప్పటికే అంతర్జాతీయ స్థాయిలో చర్చనీయాంశంగా మారుతోంది. ఇటీవల ఈ చిత్రానికి గిన్నిస్ వరల్డ్ రికార్డు కూడా దక్కిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రికార్డు కోసం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి సంబంధించిన వీడియోను మేకర్స్ తాజాగా స్ట్రీమింగ్‌కు తీసుకొచ్చారు. కార్యక్రమంలో అల్లు అర్జున్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. 'రాకా' విషయంలో తాను ఎంత కాన్ఫిడెంట్‌గా ఉన్నానో ఆయన మాటల్లో స్పష్టంగా కనిపించింది. ఈ సినిమా కేవలం భారతీయ ప్రమాణాలకు పరిమితం కాకుండా.. గ్లోబల్ స్టాండర్డ్స్‌ను దృష్టిలో పెట్టుకుని రూపొందుతున్నట్టు బన్నీ పేర్కొన్నారు. అంతేకాదు.. సినిమా ఒక కొత్త బెంచ్‌మార్క్‌ను సెట్ చేసే స్థాయిలో ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. 'రాకా'ను సాధారణ కమర్షియల్ సినిమాగా కాకుండా అంతర్జాతీయ ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకుని రూపొందిస్తున్నామని బన్నీ చెప్పిన మాటలు అభిమానుల్లో మరింత ఆసక్తిని పెంచుతున్నాయి. ముఖ్యంగా సినిమా విషయంలో ఎలాంటి అతిశయోక్తి లేకుండా తనకు పూర్తి నమ్మకం ఉందన్నట్టుగా ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి.

